అధర్వవేద సంహిత

ఓం

అధ్వరం

వాగీశాద్యాఃసుమనసః సర్వార్థానాముపక్రమే।

యంనత్వా కృతకృత్యాః స్యుస్తంనమాంుగజాననమ్ ॥

యస్యనిఃశ్వసితం వేదా యోవేదేభ్యో%ఖిలంజగత్ ।

నిర్మమేతమహం వన్దేంద్యా తీర్థ మహేశ్వరమ్॥

అంద్యాభానుసంతప్తోంద్యారణ్య మహంభజే।

యదర్కకరతప్తానా మరణ్యంప్రీతికారణమ్॥

వాచస్పత్యాదిసుమసస్కులు సకలకార్యప్రారంభంలో ఎవరినినుతించి కృతకృత్యులైనారోఅట్టి గజాననునికినమస్కరిస్తున్నాను.

ంద్యాతీర్థమహేశ్వరుని నిశ్వాసమేవేదం. అతడే వేదాలలోసమస్త జగత్తునుసృష్టించినాడు. అట్టివానికి ప్రణంల్లుతున్నాను.

అంద్యఅనే సూర్యతాపానికి వాడిఉన్నాను. ంద్యారణ్యునిభజిస్తున్నాను.ఎండకు మాడిన వారికిఅరణ్యమే కదా సుఖప్రదం!

ఆవేశం- రచన - అబ్బురం

అధ్యయనం- ఆలోచన - రచన

ఆలోచన- అధ్యయనం - రచన

రచన- ఆలోచన - అధ్యయనం.

ఇదీనా జీంతం. ఇలాగే సాగిపోతున్నదిజీంతం. ఇలాగే సాగిపోతున్నదికాలం. సాగిపోయేదేకాలం. చలనజీంతం - నిశ్చలంమృత్యువు!

అధ్యయనం- ఆలోచన - రచననా ఉచ్ఛ్వాస నిశ్వాసలు."ఏషమే

సహజోదోషః స్వభావో దురతిక్రమః”అనిపిస్తాడు వాల్మీకి
రావణునితో!“పుట్టిన్నాటిగుణం పుడకల్తో గానిపోదు” శాస్త్రాలు కాచివడపోసిన
సామెత!సామెతల్లోజీ◌ంతం ఉంది. జీ◌ంతపరమార్థం ఉంది!

మానవజీ◌ంతంలో అన్నీ మనకుఅర్థం కానివే! కొన్ని అర్థం
అయినాయిఅనుకోవడం భ్రమ- అహంకారం! మనజన్మకు కారణం
ఏ◌ు?మనం ఈ దేశంలోనేఎందుకు పుట్టాం? ◌రే
తలితండ్రులుఎందుక్కావాలి? ఎవడుఎంచుకొని జన్మించలేదు.
జన్మించాడు.గత్యంతరం లేదు.జీ◌స్తున్నాడు! ఎవనికీచావడం
ఇష్టంలేదు.అయినా అంతా చస్తున్నారు!

◌టిలోమనకు అర్థం అయిందిఏది? కాకున్నా లాక్కుపోతుందిజీ◌తం. జీ◌తం-
కర్మ - ఇ◌ ముకుదాళ్లు.అది ఎటులాక్కుపోతేమనం అటే పోతున్నాం.అందులో
ప్రయత్నంఏ◌ు ఉండదు. ‘మన ప్రయత్నమే’అనేది భ్రమ!శంకర
భగవత్పాదులుఈ భ్రమను ‘మాయ’అన్నారు. మాయలోకూడా
దృశ్యాదృశ్యాలుంటాయి.అ◌ నిజం కావు. గారడి! ‘మరి‘మాయ’ అని ఎలా
తెలుస్తుందిస్వా◌ు’ అని శిష్యుడు ప్రశ్నించాడు.శంకరాచార్యుడు
జగద్గురువు◌ున్నకున్నారు. మాట్లాడలేదు.శిష్యుడు మళ్లీ ప్రశ్నించలేదు.కాలం
గడిచింది -శిష్యుడు ప్రశ్నమరచాడు.

శంకరభగవత్పాదులుఒకనాటి అర్థరాత్రిఆ శిష్యుణ్ణి లేపారు.వెంటపెట్టుకొని
నడిచారు.కొంతదూరం వెళ్లారు.శిష్యుడు పెద్ద కేక పెట్టాడు.పారిపోతున్నాడు.
ఆదిశంకరులు శిష్యుని జబ్బపట్టుకొని నిలిపారు. ‘స్వా◌ు!పాము.
భయపెడుతున్నది.వెంట పడుతున్నది.కాటేయనున్నదిఅని రొప్పుతున్నాడు.
గుండెదడ దడ లాడుతున్నది.నాలుక ఆరుకు పోతున్నది.గురువు
పట్టు◌డిపించుకోవడానికిగింజుకుంటున్నాడు.

“అదిసర్పమేనా నాయనా?”

“అవునుస్వా◌ు సర్పమే. బుసలుకొడ్తున్నది. వదలండి- బ్రతకనీయండి”

అంతలోమరొక శిష్యుడు ది◌టీపట్టుకొని అటు పోతున్నాడు.ఆది శంకరులు ఆ
శిష్యుని చేతికాగడా అందుకున్నారు. భయభీతుడు అయినశిష్యుడు సర్పం
అనుకున్నదానిని

చూపించారు!

అదిత్రాడు!

శిష్యునిభయం క్రమంగాతగ్గింది. అతడునీళ్లు త్రాగాడు.స్థిమిత పడ్డాడు.

"శిష్యానీవు చూచిందిఏమి!"

"త్రాడు"

"ఏమనుకున్నావు?"

"పామని"

"ఎందుకు?"

"చీకట్లోభ్రమ పడ్డాను."

"నాయనా!ఆ చీకటియే మాయ!వెలుగు జ్ఞానం.మాయలో త్రాటినిపాము అనుకున్నావు.ఈ జగత్తు మాయ.అంటే అసత్యం. జ్ఞానంసత్యస్వరూపుడైనపరమాత్మను దర్శనంచేయిస్తుంది" అని మరిన్నిమహత్తరవిషయాలను మహాజ్ఞానాన్ని ప్రవచించారు.వాటికి ఇది సందర్భమూకాదు. సమయమూ కాదు.

ఇంతకూచెప్పవచ్చిందేమంటేనేను చిన్న గూడూరులోదాశరథి వెంకటాచార్య-వెంకటమ్మ విద్వత్- పుణ్య - దివ్య దంపతులకుఎందుకు జన్మించాను?

శ్రీ మద్భగవద్గీతలోఆరవ అధ్యాయం ఆత్మసంయమయోగం. అర్జునుడునరుడు.

మనలాంటివాడే!ఉపదేశిస్తున్నదిభగవానుడు!! ఉక్కిరిబిక్కిరికావడం సహజం!!!అర్జునుడు సంశయం వ్యక్తపరుస్తున్నాడు:-

అయతిశ్శ్రద్ధయోపేతోయోగాచ్చలితమానసః ।

అప్రాప్యయోగసంసిద్ధం కాం గతిఃకృష్ణ గచ్ఛతి?॥ - 37

శ్రద్ధకేంతక్కువలేదు- శ్రద్ధ గలవాడే.కాని నియతి - అదుపు లేనివాడు.మనసు యోగం మీదనిలువదు. చలిస్తుంది.అతనికి యోగం సిద్ధించదుకదా! కృష్ణా! అట్టి వానికిఏ గతులు ప్రాప్తిస్తాయి?

విద్యార్థిసకల ప్రయత్నాలూచేస్తాడు. పరిక్ష వ్రాస్తాడు.అయినా భయం పట్టుకుంటుంది.ఫెయిలైతేనో?అలాంటిదే అర్జునునిప్రశ్న!

భగవద్గీతబ్రతికే వెలుగుబాటుచూపేది! గీతనుసందర్భాల్లో కేవలంపారాయణం

చేస్తున్నారు!!ఇ౦ చిలుక పలుకులే!!!!

భగవానుడుప్రవచిస్తున్నాడు:-

ప్రాప్యపుణ్య కృతాం లోకానుశిత్వాశాశ్వతీ ః సమా ః।

శుచీనాంశ్రీమతాం గేహే యోగభ్రష్టో౦భిజాయతే।। 41

చేసినఎలాంటి సత్కార్యమూవృథా కాదని ౦వరిస్తున్నాడు:-

అతడుపుణ్యం చేశాడు.అందుకు తగిన లోకాలకుచేరుకుంటాడు. అక్కడకలకాలం ఉంటాడు.పుణ్యం అయిపోతుంది.ఆ యోగ భ్రష్టుడుశుచిమంతులైనశ్రీమంతుల ఇంట్లో'అభిజాయతే'శుభప్రదంగా జన్మిస్తాడు.

అథవాయోగినామేవ కులేభవతి ధీమతామ్।

ఏతద్ధిదుర్లభతంలోకే జన్మ యదీదృశమ్।। 42

కాకున్నధీమతులైనయోగుల కుటుంబంలోజన్మిస్తాడు. యోగులకులంలో ఇలాంటిజన్మ సాధారణంకాదు.

తత్రతం బుద్ధి సంయోగంలభతే పౌర్వదేహికం

యతతేచతతో భూయః సంసిద్ధౌకురునందన. - 43

అర్జునా!అతనికి తన పూర్వ జన్మలోని'బుద్ధిసంయోగం'లభిస్తుంది. పూర్వజన్మలోవదిలిన దగ్గరిమంచి మళ్లీయోగం కోసం ప్రయత్నిస్తాడు.

'యతతే'యత్నిస్తాడు అన్నాడు.'సిద్ధిపొందుతాడు'అనలేదు.

"బహూనాంజన్మనామంతేజ్ఞానవాన్మాం ప్రపద్యతే"7-19

భగవంతునిచేరడానికి 'జ్ఞానవాన్'కావాలి. అప్పుడూ బహుజన్మలుకావాలి!

ఇంకాఎంతో చెప్పాల్సి ఉంది.అది ప్రస్తుతం కాదు.అప్రస్తుతమూ కాదు.కాని అసందర్భం అగును.

మావంశం శుచిమంతం.శ్రీమద్రామానజయతిప్రథమ - ప్రధానశిశ్యుడు దాశరథి.

శ్రీమద్రామానుజులపిదప దాశరథియేఆచార్య పీఠం అధిష్ఠించారు.మాతాతలు

- తలిదండ్రులుమరింత శ్రీమంతులుమాత్రం కాదు.
భగవానుడు'శుచీనాంశ్రీమతాం' అన్నారు

భగవానుడుచెప్పింది శుచిమంతంఅనే శ్రీమంతం!

నేనుయోగ భ్రష్టుణ్ణయిజన్మించినట్లున్నాను!ఇది అనుమానమేప్రత్యక్షం కాదు. ◌నయమే!గర్వం కాదు.

నాబాల్యాన్ని తలచుకున్నపుడుబహుశః నేనుపడ్డన్ని కష్టాలు, నేనుమోసినన్ని బరువులుచాలా తక్కువ మందిమోసి ఉంటారు! అయినా జీ◌తగమనంలో 'చక్కనిరాజ మార్గము'నేతప్ప 'సందులు గొందులు'పట్టలేదు. జీ◌తంలోనాకు కలిగినన్ని అవాంతులు,ఉపద్రవాలు, ప్రాణాపాయాలుబహు తక్కువమందికి కలిగి ఉంటాయి!వాటిని నా ఆత్మకథ 'జీవనయానం'లో◌వరించాను. ఇంతకు◌ుంచటం గీత దాటటంఅవుతుంది!

బాల్యంనుంచే నేనుస్వాతంత్ర్య సమరంలోపాల్గొన్నాను. గతశతాబ్దపు నాలుగు, అయిదుదశకాల్లో నిజాం వ్యతిరేకపోరాటం నిప్పులు కక్కింది.ప్రాణాలకుతెగించి నాటిసాయుధపోరాటంలోపాల్గొన్నాను. అందుకుఈ నాటికి గర్విస్తున్నాను.ఆపోరాటం 'గోలకొండకిల్లకింద' నిజాం అధికారానికిగోరీ కట్టింది. ఆ సమరంలోతుపాకి మాత్రమేకాదు. కలం పట్టి◌ప్లం◌ంచాను. అప్పుడు వ్యాసాలు,గేయాలు, పద్యాలూవ్రాసాను. వాటినిపెద్ద పెద్దవారు మెచ్చుకునేవారు! పిల్లవాణ్ణికదా ప్రోత్సహించడానికిఅనుకునే వాణ్ణి!

నాకుచదవడం ఒక వ్యసనం.చిన్న నాటినుంచీ◌వక్షలేకుండా సకలసాహిత్యాలూ అధ్యయనంచేస్తున్నాను. రాత్రింబవళ్లుచదవడంలోటీ, పెట్టెలకొద్ది సిగరెట్లు కాల్చేవాణ్ణి.

అధ్యయనం,నిబద్ధత వలనచెప్పవలసిందిరాసులు కొద్ది ఉండేది.చెప్పవలసినవాటిని ఎన్నుకోవడంలోపోరాడడం దృష్టిలోఉండేది. వ్రాసేపుడుఏకాగ్రత! అన్యమనస్కతలేదు. మనసు◌షయం ◌దనే కేంద్రీకృతంఅవుతుంది. ఇ◌ అచ్చంఅభ్యాసం వలనరావు. నాడు పూర్వ, పరజన్మలుతెలియవు. అంతామనమే సాధించాంఅనుకునే వాణ్ణి!నాటి నా రచనలుబావుండడానికి అధ్యయనం,ఏకాగ్రత పూర్వజన్మసంచితాలనే పరమసత్యంఇప్పుడు తెలుస్తున్నది!

జీ◌తంలోఇంతవరకు 'నిజదారసుతోదరపోశణార్థం' తప్ప స్వప్రయోజనంఎరుగను. నా సాహిత్యంసాంతం ప్రజాయత్తమే!నిజాం నాటి, నిజాంతదుపరి తెలంగాణప్రజాజీ◌త చిత్రణకునవలలు వ్రాసాను.నేను కాదాచిత్క్యంగానవలా కారుణ్ణికాలేదు. కావాలనిఅయినాను. అధ్యయనంచేసి అయినాను. గతశతాబ్దపు ఆరు, ఏడు పదుల్లోనవలలు వ్రాశాను.అప్పుడు

డ్రింక్స్ కూడతీసుకున్నాను.

నవలలువ్రాసేనాటి నా అనుభవాలుకొల్లలు. వ్రాసేపుడుమైమరచే వాణ్ణి.ఆ వాతావరణంలోనేమసలే వాణ్ణి.కథా కాలానికి పరకాయ ప్రవేశంచేసే వాణ్ణి. పాత్రల్లోనేనే నిండి పోయేవాణ్ణి!నా నవలల్లోపాత్రలు పలుకుతాయి.రచయితను ఁరు వెదకిపట్టుకోవాలి!

సాధారణంగాదొరకను.

ఒకంంత అనుభవం.దుష్ట, శిష్ట పాత్రలన్నీనా సృష్టే! అయితే పాత్రలుస్వయంగా ఎదుగుతాయి! ఒక్కోసారిఅం నా మాట ంనవు!స్వతంత్ర మార్గంఅనుసరిస్తాయి! అప్పుడు నాలోఆనందం పొంగి పొరలుతుంది!ఎందుకు! నా మాట ంననందుకు!అంత స్వేచ్ఛగా ఎదుగుతాయిపాత్రలు - కావండీ- వ్యక్తులు ! వారి ఆయుర్దాయంనా కంటే సుదీర్ఘం!

'చిల్లరదేవుళ్లు'లో వనజ వట్టిముడి సరుకు! ఆమె ఆకాశమంతఎదుగుతుంది! నాదిప్రేక్షక పాత్ర అవుతుంది.ఆ ఎదుగుదలకు మురుస్తాను.అప్పుడు నా మాటగా సారంగపాణిఅంటాడు:- 'వనజా!నీవు మనిషిం కావు. దేవతవు''

''మోదుగుపూల'లోజానకి, 'జనపదం'లో మంగమ్మ ప్రకాశ,'శరతల్పం'లో గురువయ్య,'పావని'లో పావని అలావారంతట వారే ఉన్నతులుఅయినారు!

అనవలల్లోనినా శిల్పం సాధారణంకాదు. అసాధారణం అంతకంటేకాదు. అది సహజం.ప్రకృతిలాగానే పూస్తుంది.రాల్తుంది.

జోనతర్షేతోపత్థర్‌థే

జోతర్షేతో ఖుదాబన్‌బైతే

తరచకున్నరాళ్లు. తరచినదేవుళ్లు!

నాపాత్రలందరూ సామాన్యులు.మాన్యులుగా పెరుగుతారు.'సామాన్య' మాన్యులమధ్య 'సా' మాత్రమేవ్యత్యాసం. ఉద్యమాలన్నీఆ 'సా' తొలగించడానికే!

నాలోనిఈ శిల్ప సంపద పూర్వజన్మనుంచి వచ్చినజమ, అది నా ప్రస్తుతఅభిప్రాయం!

అందరూఅర్థం సాధించవచ్చు!శిల్పం కొందరికి

మాత్రమేచెందుతుంది!సాధించడం సులభంకాదు!

నాకు30, 32 ఏళ్ల ప్రాయంలోవాల్మీకి రామాయణంసాంతం అధ్యయనంచేశాను. రామాయణరచన చేసేప్పటిఅనుభూతి వేరు.నేను వ్రాస్తున్నఘట్టం దృశ్యా దృశ్యంగానా ముందు కదలాడేది.రామచంద్ర మూర్తి,సీతమ్మ తల్లినాతో మాట్లాడేవారు.ఏదో అనిర్వచనీయ అనుభూతి!దాన్ని ఏమంటారు? తెలియదు.తోచదు. అర్థంకాదు.

తెల్లవారుజామున లేస్తాను.వాల్మీకి లోకంలోకివెళ్లిపోతాను. ఆనాడునేను వ్రాసింది అచ్చుకుపోతుంది. నేనుతిరిగి చూడను.దిద్దను. ఆఫీసుకు వెళ్లిపోతాను.

మాతండ్రిగారు రామాయణంలో ిశేష కృషి చేశారు. ఆ గ్రంథంవారికి కరతల ఆమలకం.ఒక నాటిమాట. వారునేను వ్రాసింది చూశారు.సాయంత్రం నేనుఇంటికి చేరుకున్నాను.“రంగడూనీ ిద వాల్మీకి ఆవేశించినాడు.కాకున్న ఇంతటిరచన సాధ్యముకాదు” అన్నారు. మా తండ్రిగారుశ్రీమాన్ దాశరథి వెంకటాచార్యులవారు. ఆ పదాలు నాకు అంబరాన్నిఅందించాయి.

ఏదోఅనిర్వచనీయ అనుభూతి!దాన్ని ఏమంటారు? తెలియదు.తోచదు అర్థంకాదు!

తెలిసింది.తోచింది. అర్థం అయింది- అది వాల్మీకి నన్నుఆవేశించిన తీరు!

నేనుఎంత ధన్యుణ్ణండీ!రామాయణం రచించాను.పెద్దలు మెచ్చారు.శ్రీరామ వారు ప్రచురించారు!ఆంధ్రులు అభిమానించారు!!!!

శ్రీమద్భాగవతరచన ఒక ఆనందానుభూతి.శ్రీకృష్ణభక్తి, శాంతి,సామరస్యం! ఒక ప ిత్ర,పునీత పురాణంలో మునిగితేలడం.

యస్యాంవై శ్రూయ మాణానాంకృష్ణే పరమ పూరుషే

భక్తిరుత్పద్యతేపుంస శ్శోక మోహ భయాపహా

భాగవతపురాణంలో పరమ పురుషుడైనకృష్ణుని దివ్య కథలున్నాయి.అది ింటే భక్తికలుగుతుంది. అందువల్లనరులకు కలిగే శోకం,మోహం, భయంతొలుగుతాయి.

భాగవతరచన చేస్తున్నప్పుడువ్యాస మహర్షి,భక్త శిఖామణిపోతనామాత్యుడునన్ను ఆవేశించినట్లున్నారు!

శ్రీమహాభారతం రచించమనిిత్రులు, ప్రచురణకర్తలు వత్తిడితెచ్చారు.

భారతంపంచమవేదం. వ్యాసమహర్షి లక్షశ్లోకాలుగారచించారు.

"ధర్మతత్త్వజ్ఞులుధర్మశాస్త్రంబనియధ్యాత్మ ిదులువేదాంతమునియు

నీతివచనుల్ నీతిశాస్త్రంబని క ి వృషభులుమహా కావ్యమనియు

లాక్షణికులుసర్వలక్ష్య సంగ్రహమనియైతిహాసకులితిహాస మనియ

బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చయంబనిమహి గొనియాడుచుండ

ిిధవేద తత్త్వవేదవేదవ్యాసు

డాదిముని పరాశరాత్మజుండు

ిష్ణుసన్నిభుండుిశ్వజనీనమై

పరగుచుండజేసె భారతంబు"

తెలుగులోనన్నయ్య - తిక్కన్న- ఎర్రాప్రగడ ఒకరి తరువాతఒకరు రచించి భారతంపూర్తి చేశారు. ఆంధ్రదేశంలో భారతంఒక్కరే రచించి పూర్తి చేసినవారుఅరుదు. అయినా శ్రీమహాభారత రచనకుపూనుకున్నాను. ముందుగామద్యం మానేశాను.ఆరాధన చేసి శ్రీమహాభారత రచనప్రారంభించాను. అనుకున్నట్లుగానేఇక్కట్లు ప్రారంభంఅయినాయి. లెక్కచేయలేదు.పరాత్పరుని నమ్ముకున్నాను.రచన సాగించాను. భీష్మపర్వం గీతోపదేశం వద్దఉన్నాను. జరగరానిది- జరగకూడనిది జరిగిపోయినది!

మాజ్యేష్ఠ పుత్రుడుిజయకుమార్ ఆత్మహత్యచేసుకున్నాడు.

కనిష్ఠపుత్రుడు ిరించి పెండ్లిచేసుకొని మమ్ములనుిడిచాడు - వేరై పోయాడు.

కమలా,నేనూ ఆస్పత్రి పాలైనాం.ఇద్దరు కూతుళ్లు,అల్లుళ్లు ఎంతోసేవ చేశారు. ఆస్పత్రినుంచి వచ్చాం. నాకుమానసిక వత్తిడి.

ఇహభారతం వ్రాయకూడదనుకున్నాం.కాగితాలుమడిచిపెట్టేశాను. రచనమానుకున్నాను. మనశ్శాంతికైకన్యాకుమారి ివేకానందఆశ్రమంలో కొన్నాళ్లున్నాం.అప్పుడు 'భారతం పూర్తిచేయాలి'అనే నాదం నన్నువదల్లేదు!కన్యాకుమారి ఆదేశమా?ివేకానందుని ఆనతియా?తెలియదు. అంతరాత్మనుప్రబోధిస్తున్నది!రచించమంటున్నది!ప్రోత్సహిస్తున్నది!

వారిఆజ్ఞకు తలొగ్గాను.ఇంటికి చేరుకున్నాం.ప్యాంటు, షర్టు వదిలేశాను.ఖద్దరు ధోవతి,లాల్చి ధరించాను.సిగరెట్టు మానేశాను.‘‘ఊర్ధ్వపుండ్రం ధరించాను.భగవదాజ్ఞగాభగవద్గీతతోరచన ప్రారంభించాను.

జరిగిందిమరచాను. భారతంలోపడిపోయాను. భగవంతుడేరచన చేయించాడు!ి చిత్రం అవసరమైందిస్ఫురిస్తుంది. గ్రంథందొరుకుతుంది. అనుకున్నభాగం వ్యక్తం అవుతుంది!రచన సుందరంగా, సురుచిరంగాసాగిపోతుంది. ఎంతనివెతగ్గలం? అనుకున్నదిప్రత్యక్షం అవుతుంది.వ్రాసింది తిరిగి చూడను.శుద్ధ ప్రతి వ్రాయను!ఒక్క హంసపాదు పెట్టను!మరి ఇది భగవానుడువ్రాయించింది కాదనిఎవరనగలరు?

లౌకికానాంహిసాధూనాం అర్థం వాగనువర్తతే।

ఋషీణాంపునరాద్యానాం వాచమర్థోనుధావతి ॥

భసవభూతి- ఉత్తర రామ చరితం-1-2ా

ప్రచురణ

ప్రచురణరచన కన్న ప్రముఖంఅయింది. ప్రచురించనిరచన స్వంత స్వప్నం.అన్యులకు అందుస్థానంలేదు! ప్రచురణిషయంలో అంతగా అవరోధాలుఏర్పడలేదు - కేవలంభగవదనుగ్రహం.

1.ిశాలంధ్ర ప్రచురణాలయంవారు ‘దాశరథి రంగాచార్య రచనలు’అని అయిదు సంపుటాలుప్రచురించారు. వాటిలోఆత్మకథ, నవలలు,కథలు, లేఖలూఉన్నాయి.

2.శ్రీరామా పబ్లిషర్స్ వారు శ్రీమద్రామాయణంఒక సంపుటం, శ్రీమహాభారతం మూడుసంపుటాలు, శ్రీమద్భాగవతముఒక సంపుటం మొత్తంఅయిదు సంపుటాలు ప్రచురించారు.

3.‘ఎమెస్కో ఆర్షభారతి’వారు నాలుగు వేదాలనుతొిమ్మది సంపుటాలుగాప్రచురించారు.

ఇిమొత్తం పందొిమ్మిదిసంపుటాలయినాయి. పునర్ముద్రించవలసినమరో అయిదు సంపుటాలున్నాయి.

భగవంతుడుముందు ఏిు వ్రాయించనున్నాడో!మరోసారి గీతాశ్లోకం గుర్తు చేస్తున్నాను.

ప్రాప్యపుణ్య కృతాం లోకానుషిత్వాశాశ్వతీః సమాః ।

శుచీనాంశ్రీమతాం గేహే యోగభ్రష్టోభిజాయతే ॥

వేదంసర్వజనీనం - సర్వకాలీనం.

వేదంభగవంతుని వాక్కు,భగవంతుడు- పరాత్పరుడు - ఈశ్వరుడుఒక్కడే! నాద్వితీయం-రెండవవాడు లేడు.సమస్త చరాచర ప్రకృతిసృష్టి, స్థితి, లయకారుడుఅతడే! అతని వాక్కునకు- వేదానికి - జరామరణాదులులేవు!

వేదానికిదేశాల హద్దులతో,మతాలతో, వర్ణాలతో,వర్గాలతో, కులాలతోప్రమేయం లేదు.అదితి భూమి. అదిఅంభాజ్య. రాజకీయరాక్షసులు తల్లిభూమినిచీల్చి దానికోసం పోరాడిప్రజల రక్తం పారిస్తున్నారు!తాము భద్రంగాఉంటున్నారు!

తగజలరేఖచేవలయితంబగుకొంచెపు మట్టిముద్దకై

జగడములాడియాడి పెలుచన్ంభజించి భుజించుచున్నదు

ర్భగన్నృపులిచ్చువారె!తలపం గడు నీచులవారియందు నొ

ప్పుగధనలేశ కాంక్షగలపూరుషులుం గడు హీనులేకదా!

భర్తృశోకానికి లక్ష్మణకం ఆంధ్రం.

"మృత్పిండోజలరేఖయా వలయిత"ఈభూమి చిన్న మట్టిముద్ద. దాని చుట్టూనీరుంది. దాన్ని పంచుకొనిపాలిస్తున్నారు క్షుద్రులుఅంటున్నాడు.

వేదంసమస్త మానవాళికీజీవితం, నీతి, ధర్మంనేర్పింది. కేవలం2000 సంవత్సరాల క్రితంక్రీస్తు అస్తమించారు. తదుపరి600 సంవత్సరాలకు మహమ్మదుప్రవక్త అవతరించారు.అప్పటి దాకా క్రైస్తవంవ్యాప్తి లేదు. క్రీస్తుజన్మభూమి 'జెరూసలం'చుట్టూ ఇస్లాం మతమేప్రాబల్యంలో ఉంది!అప్పటికి యూరొపు మహారణ్యం!అది జనారణ్యం అయింతరువాత క్రైస్తవంఅయింది! నాడు యూరొపులోవేదధర్మ ప్రచారంజరిగి ఉంటే ఇప్పుడుయూరొపులో వేద ధర్మమేఉండేది! కాని నాటికిభారత దేశంలోనేవేద ధర్మానికి ప్రమాదం- కాదు - గ్లాని - ఏర్పడింది!

సృష్టిమొదలై ఇప్పటికి195,58,85,000 సంవత్సరాలు.కలియుగం ప్రారంభమై5,100 సంవత్సరాలు. క్రీ.శ200 పోగా కలి 3,100 సంవత్సరాలపాటు మానవ జాతిఏ ఆధారంగా జీవించింది?వేద ధర్మమేక్రీస్తు పూర్వపు మహానాగరికతలకు కారణం.పారిశ్రామిక విప్లవం వచ్చిమనిషిని మరను చేసేదాకా సమస్త ప్రపంచంగ్రామ జీవితమే!ఆ జీవితం ఏర్పరచిందివేదమే - వేదమే- వేదమే!

" Veda throwa flood of light upon the religions of all European Countries before theintroduction of Christianity " Griffith.

"సానోభూమిర్విసృజతాం మాతాపుత్రాయ మే పయః"

భూమినాకు తల్లి. నేనుఆమె బిడ్డను. నాతల్లి నా కొరకు భూమిఅపిద పాడి కలిగించునుగాత.

"మాతాభూమిః పుత్రో అహంపృథివ్యాః పర్జన్యపితా స ఉనః పిపర్తు"

నాతల్లి భూమి.పృథివి బిడ్డను.పర్జన్యుడు నా తండ్రి.వారు నన్ను పోషింతురుగాత.

వేదంభూమండలాన్నిగురించి చెపుతున్నది.నేటి సంకుచితదేశ, ప్రాంత, సిద్ధాంతాలనుగురించి చెప్పడంలేదు.

మనది" వసుధైవ కుటుంబకం" లోకమే ఇల్లు!

వేదము- అహింస- భూతదయ.

"మాహింస్యా త్సర్వా భూతాని"ఏ ప్రాణినీ హింసించకుఅంటుంది వేదం. పశుపక్ష్యాదులను,వృక్షలతాగుల్మాదులను,క్రిమికీటకాదులనుహింసించరాదు.పృథివి, అప్, తేజో,వాయు, ఆకాశము పంచభూతాలు. భూతంఅంటే ప్రాణం ఉన్నదిఅని అర్థం.

అందువలనపంచ భూతాలనుసహితం హింసించరాదు.

మావోరిషత్ఖనితా యాస్మైచాహం ఖనామివ ః।

ద్విపచ్చతుష్పదస్మాకంసర్వమస్తనాతురమ్॥

ఋగ్వేదం10 - 18 - 20

ఓషధులారా!నేను మిమ్ము త్రవ్వితీస్తున్నాను. నాకుహాని కలిగించవద్దు. ఎవరి కోసం త్రవ్వానోవారికి హాని కలిగించవద్దు.మా ద్విపద, చతుష్పదసంపదలు నిరోగులుకావాలి.

"అమ్మా!భూమి! నిన్ను త్రవ్వకతప్పడం లేదు.బాధ కలిగిస్తున్నాను.మన్నించు. మళ్లీపూడుస్తాను" అని నేలనుత్రవ్వుతారు!

"ఇషేత్వోర్జే త్వా వాయవ"

వృక్షశాఖా! నిన్ను వర్షముకొరకని నరుకుచున్నాను.

వేదంఅందరికీ తెలియకపోవచ్చు. వేదసంప్రదాయం అందరికీ తెలుసు.ఇప్పటికీ పల్లెల్లో,నేల త్రవ్వేపుడూ,చెట్టు కొట్టేపుడూమొక్కుతారు.

వేదంమానవత, ప్రేమ,కరుణ, దయ, అహింసలనుబోధించింది. అధ్వరంఅహింసా యజ్ఞం!

గౌతమబుద్ధుడు బోధించినఅహింస ఆకాశం నుంచిఊడిపడింది కాదు. బుద్ధునిఅహింసకు మూలాలువేదంలో ఉన్నాయి. అయితేబుద్ధ భగవానుడుఅహింసకు ఆచరణాత్మకతాత్వికత కలిపించాడు.ప్రచారం చేశాడు. దానికిజీవిత భాగస్వామ్యంకలిగించాడు. అహింస- బుద్ధ భగవానుడుపర్యాయ పదాలైనాయి!ఇది సాధారణ కార్యం కాదు.

క్రీస్తుగౌతమ బుద్ధునిఅహింస, కరుణలనేఅవలంబించాడు.ప్రచారం చేశాడు. క్రైస్తవంఅభినవ బౌద్ధమే!అన్యం కాదు. ఇది సందర్భంకాదు కాని క్రీస్తు, బుద్ధునిజీవితాల్లో కూడా సామ్యంఉంది!

బౌద్ధంనుంచి క్రైస్తవంవచ్చింది. కాబట్టిక్రైస్తవు మూలాలుసహితం వేదంలోనివే!

ఇస్లాంకుప్రేరణ క్రైస్తవం.భౌగోళికంగా రెండూ సుమారుఒకే ఖండంలో అవతరించాయి.బైబిలు లోనిపాత నిబంధననుఇస్లాం ఆమోదిస్తుంది.క్రీస్తును ప్రవక్తగాఅంగీకరిస్తుంది.

ఇస్లాంఅంటే శాంతి, వినయం,క్షేమం.

ఏమతానికి, సిద్ధాంతానికి,ఇజంకు, జీవన విధానానికైనాశాంతి, సామరస్యాలేమూలస్తంభాలు.

ఇస్లాంమీద క్రైస్తవ ప్రభావంఉంది. కాబట్టి మూలాలుసహితం వేదంలోనివే!

మహాత్మునిశాంతి, సామరస్యం, అహింస,గ్రామ స్వరాజ్యం అన్నీవేదం నుంచి నడచివచ్చినవే!

ఓంకారం

"బ్రహ్మహవై బ్రహ్మాణంపుష్కరే ససృజే. సఖలుబ్రహ్మా సృష్టిశ్చిన్తామ్ఆపేదే. కేనాహంఏకేనాక్షరేణ సర్వాంశ్చ కామన్,సర్వాంశ్చలోకాన్, సర్వాంశ్చదేవాన్, సర్వాంశ్చ వేదాన్,సర్వాంశ్చ యజ్ఞాన్,సర్వాంశ్చ శబ్దాన్, సర్వాంశ్చవృష్టీః, భూతానిస్థావర జంగమాన్యనుభవేయమ్ఇతి. సబ్రహ్మచర్యమ్అచరత్. సఓమ్ ఇత్యేతద్అక్షరమ్ అపశ్యత్ త్రివర్ణంచతుర్మాత్రంసర్వవ్యాపి".

బ్రహ్మయేబ్రహ్మనుపుష్కర క్షేత్రమునప్రతిష్ఠించాడు. అట్లుప్రభవించినబ్రహ్మ చింతించినాడు.సమస్త వాంఛల్ను,సమస్త లోకాలను,సమస్త దేవతలను,సమస్త వేదములను,సమస్త యజ్ఞములను,సమస్త శబ్దములను,సమస్త వర్షములను,స్థావర జంగమాత్మకసమస్త భూతములనుఒకే అక్షరమున అనుభవించుటెట్లు?అతడు బ్రహ్మచర్యమునుఆచరించినాడు. అతడు'ఓమ్' అను అక్షరమునుదర్శించినాడు. అదిమూడు వర్ణములది.నాలుగు మాత్రలది.సర్వవ్యాపి.

గోపథబ్రహ్మణము.1-16

ఆద్యాభిస్తిస్నభిః ప్రణవమాత్రాభిరాప్తవ్యాన్ ఋగాదీన్‌ప్రతిపాద్య అంతేసమామ్నాతమ్"తస్య మకారమాత్రయాపశ్చన్ద్రమసమ్అథర్వ వేదం నక్షత్రాణ్యోతిస్వమ్ ఆత్మానమ్ అనుష్ఠుభంఛందః ఏకవింశస్తోమమ్"

గో.బ్రా1. 20

ప్రణవమందలి మొదటిమూడు మంత్రాలచేఋగ్యజుస్సామవేదములనుప్రతిపాదించి చివరకుఅన్నాడు :-

ప్రణవపునాల్గవ మాత్రమకారంనుంచి జలమును,చాంద్రుని, అథర్వ వేదమును,స్వయయును దర్శించినాడు.ప్రణవము అనుష్టుప్ఛందము, ఏక ంశస్తోమముఅయినది.

ప్రణవపుచివరి మాత్రంఅథర్వ వేదము అయినందునవేదములందుఅథర్వ వేదము నాలుగవది- చివరిది అయింది.

అథర్వ వేద దర్శనం.

పూర్వం స్వయంభువ బ్రహ్మ సృష్టి చేయదలచాడు. తపస్సు ప్రారంభించాడు. తపస్సు వలన బ్రహ్మ రోమకూపాలన్నింటి నుంచి స్వేదం ప్రవహించింది. ఆ స్వేద జలంలో బ్రహ్మ తన నీడ చూశాడు. అపుడు అతని ీర్య స్ఖలనం జరిగింది. జలంలో ీర్యం పడింది. స్వేదజల సహిత ీర్యం రెండు భాగాలు అయింది. ఒక భాగపుీర్యం పక్వం అయింది. అది భృగు మహర్షి రూపం దాల్చింది. అపుడు బ్రహ్మ అంతర్ధానుడు అయినాడు. అతడు భృగువునకు కనిపించలేదు. ఆ ఋషి బ్రహ్మను దర్శించదలచాడు. ఎంతో ఆతురుడు అయినాడు. వ్యాకుల పడినాడు. బాధపడ్డాడు.

భృగువు బాధను ఆకాశం భరించలేక పోయింది. ఆకాశవాణి పలికింది. " **అథార్వాగ్ ఏనమ్ ఏతాస్వేవాప్స్వన్విచ్ఛ** " - నీవు చూడనిచ్ఛగించు వానిని జలమధ్యంలో అన్వేషించు. ఆకాశవాణి భృగుసవును 'అథర్వాక్ ' అని పిలిచింది. అందువలన భృగువు - అథర్వుడు కూడా అయినాడు.

తదుపరి ిగిలిన రేతస్సు, జలము పక్వ మైనం. బ్రహ్మ నోటినుంచి వరుణ శబ్దం వెలువడింది. అతని అవయవాల నుంచి రసం ప్రవహించింది. అందునుంచి **'అంగిరస'** మహర్షి ఆర్భంచారు. అంగములందలి రసం నుంచి పుట్టాడు. అందువలన **'అంగిరసుడు'** అయినాడు.

ఆ ిధంగా బ్రహ్మనుంచి అయోనిజులుగా భృగు అంగిరస మహర్షులు ఆర్భంచారు. పాశ్చాత్య మానస పుత్రులైన యూనివర్సిటీల మేధావుల అయోనిజ జననాలను పుక్కిటి పురాణాల క్రింద లెక్కకడ్తారు! వామ పక్షమేధావులు ఒకవర్గం వారు తమ పొట్టలు నింపుకోవడానికి అల్లిన కథ లంటారు! వారు భరత ఖండానికి సంబంధించిన దేనినీ నమ్మరు. పాపం ీరు తెల్లవారికి పురాతన, మహోన్నత భారత సంస్కృతి, నాగరికత, తాత్వికతలను బానిస పాశాలతో బంధించి అంధకార కూపంలో పడేస్తారు! ఇంకా పాలపళ్లు రాలని సైన్సు అనే వర్తకాన్ని అందలానికి ఎక్కిస్తారు. తాము బోయీలయి మోస్తారు!

కృత్రిమ సంతానం ఆధునికసైన్సు కనుకొన్నది మాత్రం కాదు. భారత ఇతిహాసంలో ఏనాటినుంచో అప్రాకృత కృత్రిమ సంతానం ఉంది. కుమార స్వాి, ద్రోణుడు, ద్రౌణి,

కౌరవులు ిరంతా కృత్రిమ సంతానమే! ఈ ిషయం నేను రచించాను శ్రీమహా భారతంలో చర్చించాను. ఇది పీఠిక ఇంతకు మంచి వ్రాయలేను.

శస్త్రి చికిత్స Surgery భారత వైద్యంలో అనాదిగా ఉంది. అశ్వినులు భోజరాజు మెదడు ఆపరేషను చేసి చికిత్స చేశారు. అవయవాలు అతికించడం ఘనంగా చెప్పుకుంటున్నది అలోపతి వైద్యం. దక్షునికి మేకతల, ినాయకునికి ఏనుగుతల శస్త్రి చికిత్స ద్వారా ిజయవంతంగా అమర్చిన మహాచరిత్ర అయుర్వేదానిది!

యువనాశ్వుడు పురుషుడు. స్త్రీ సంపర్కం లేకుండా అతనికి గర్భం కలిగించి మాంధాతను పుట్టించింది భారతవైద్య శాస్త్రిం! మగవాడు బిడ్డను కనవచ్చునని ఈ మధ్య అలోపతి కనుగొన్నది!

బృగు, అంగిరసుల జన్మకు ఏదో శాస్త్రాధారం ఉండాలి. అది ఏది? అని ప్రశ్న. ప్రశ్నకు ఆలోచనతో పని లేదు.

భారత ఇతిహాసం పదుల వేల సంవత్సరాలది. కాలం ఎన్నింటినో ింగుతుంది! పైగా

భారతదేశం వేయేళ్లకు పరాయి పాలకుల బానిసత్వంలో బ్రతికింది! భారత స్వప్రయోజనపరులు

తక్కువ వారేం కారు! తమ తల్లిని సహితం తార్చ గలవారు! ఎవరు మాయం చేశారో ఎలా చెప్పడం?

ఇన్నింటిని తట్టుకొని భారత వైద్య ిధానం ఇవ్వాళ యూరొపు, అమెరికాకు పాకిందంటే

దాని బలం గుర్తించండి. భారత ప్రజగా గర్వించండి. బానిసలుగా మూలక్కండి! ఇది స్థాలీపులాకం! ఎంతైనా చెప్పవచ్చు. ఇది సందర్భం కాదు.

బ్రహ్మ అథర్వ, అంగిరసులను తపస్సు చేయమన్నాడు. వారు తపస్సు చేశారు. అలా తపస్సు చేస్తున్నపుడు బ్రహ్మ వాడికి ఒక వేదాన్ని దర్శింపచేశాడు. దాన్ని **'అథర్వ అంగిరో వేదం'** అన్నారు. అథర్వ, అంగిరసులు దర్శించి నందున దానికి ఆ పేరు. అథర్వ వేదానికి గల ఇతర నామాల్లో **'అధర్వాంగిరం'** ఒకటి.

అథర్వ, అంగిరుల తపః ప్రభావంతో వారు, ఏకర్చ, ద్వ్యర్చాది ఇరువది మంత్ర దళాలను దర్శించారు. అందువలన అథర్వ వేదంలో ఇరువది కాండలున్నాయి.

" శ్రేష్ఠోహివేదస్తపసోధిజాతో బ్రహ్మజ్ఞానాం హృదయే సంబభూవ " గో.బ్రా 1 - 9

ఈ వేదం తపసు నుంచి ఆిర్భింంచింది. బ్రహ్మ జ్ఞానుల హృదయం నుంచి సంభిించింది. కావున శ్రేష్ఠము.

“ఏతద్వై భూయిష్ఠ బ్రహ్మయద్ భృంగి రంగి రసః. యే అంగిరసః సరసః

యేథర్వాణస్తద్ భేషజం. యద్ భేషజం తద్ అమృతం యదమృతం తద్ బ్రహ్మ” గో.బ్రా 3 - 4

భృంగి రంగిరోవేదమే బ్రహ్మవేద మగుచున్నది. అంగిరస మనునది రసం. అథర్వ మనునది వైద్యం. వైద్యమే అమృతమగుచున్నది. అమృతమే బ్రహ్మ.

అథర్వ వేదానికి బ్రహ్మ వేదమని కూడా పేరు. అథర్వ వేదంలో చికిత్స చెప్పబడింది. అందువలన అది భేషజ వేదం. రసప్రధానమైనందున రసవేదం అవుతున్నది.

“ న తిథిర్నచ నక్షత్రం నగ్రహో న చన్ద్రమా ః

అథర్వ మంత్ర సంప్రాప్త్యా సర్వసిద్ధి ర్భంష్యతి”

అథర్వ మంత్రాలు లభించిన వానికి తిథి, నక్షత్ర, గ్రహ, చంద్రులతో సంబంధం లేకుండా ‘సర్వసిద్ధి’ కలుగుతుంది. అన్నీ లభిస్తాయి.

యస్త్రాథర్వణాన్ మంత్రాన్ జపేచ్ఛ్రద్ధయాన్విత ః।

తేషామ్ అర్థోద్భవం కృత్స్న ఫలం ప్రాప్నోతి సధ్రువమ్ ॥

అథర్వ వేద మంత్రాలను భక్తి శ్రద్ధలతో పఠించాలి. అట్లయిన ఆ మంత్రాలలో చెప్పబడిన ఫలితం తప్పక లభిస్తుంది.

యస్య రాజ్ఞో జనపదే అథర్వా శాంతి పారణా ః

నివస్యతి తద్రాష్ట్రం వర్ధతే నిరుపద్రవమ్.

ఏ రాజు యొక్క జనపదంలో అథర్వ వేదపు ‘శాంతిక కర్మ’ పారగులుంటారో ఆ దేశం

నిరుపద్రవంగా వర్థిల్లుతుంది.

అథర్వ వేద వ్యాఖ్య.

యే పూర్వోత్తర మీమాంసే తేవ్యాఖ్యాయాతి సంగ్రహాత్

కృపాలుః సాయణాచార్యో వేదార్థం వక్తుముద్యత ః ॥

వ్యాఖ్యాయ వేదత్రయమాముష్మిక ఫలప్రదమ్

ఐహికాముష్మిక ఫలం చతుర్థం వ్యాఖ్యాయతే ॥

సాయణాచార్యుడు కృపాళుడు. అతడు పూర్వ ఉత్తర ◌ీమాంసలను సంగ్రహంగా వ్యాఖ్యానించాడు. వేదాలకు అర్థం చెప్పడానికి ఉద్య◌ించాడు.

ఆముష్మిక ఫలాలను ప్రసాదించే నాలుగవ వేదాన్ని వ్యాఖ్యానిస్తున్నాడు.

అథర్వ వేదం వ్యాఖ్యానించే ముందు చెప్పిన చివరి రెండు - 9, 10 - శ్లోకాల◌ మొదటి 8 శ్లోకాల్లో హరిహర బుక్కరాయలును కీర్తించి హరిహరుడు తనను అథర్వవేదం వ్యాఖ్యానించమని కోరడాన్ని చెప్పాడు.

సాయణాచార్యుడు ఒక్కడే చతుర్వేద వ్యాఖ్యాత. అతని వ్యాఖ్యానం లేని వేదం అర్థం కాదు. భారత దక్షిణ పథాన్ని తురుష్కులు సుమారు ఆక్ర◌ించిన కాలం అది. అప్పుడు ◌ద్యారణ్యుడు భారత ధర్మాన్ని రక్షించడానికి , హరిహర బుక్కరాయలచే ◌జయనగర సామ్రాజ్యం స్థాపింపచేశారు. రాజుల పోషణలో సాయణాచార్యులు వేదాలకు భాష్యం వ్రాశారు. ప్రాక్, పాశ్చాత్య ◌ద్వాంసులందరూ సాయణ భాష్యంతోనే వేదాన్ని అర్థం చేసుకున్నారు. పాశ్చాత్య - ఆధునిక భారత వేద ◌ద్వాంసులు సాయణుణ్ణి తీవ్రంగా ◌మర్శించారు! దీనిని తిన ఇంటి వాసాలు........''

సాయణుడు చేసిన పాపం ఏ◌? అతడు ◌నియోగంలో యజ్ఞ◌ధిని, పశుబలిని ◌వరించిన ప్రతిదానికీ పూర్వ ప్రమాణాలు చూపారు. పాశ్చాత్య ◌ద్వాంసులు వేదాన్ని వెక్కిరించడమే ధ్యేయంగా గలవారు. పశుబలి వారికి పశుహింసగా తోచింది. దాని ఆధారంగా వేదపు ఆర్యుల జీ◌తం ఆట◌కంగా వ్యాఖ్యానించడానికి చేతికి అందింది. వాస్తవంగా వేదంలో ఎక్కడా 'ఆర్య' జాతి లేనే లేదు!

పాశ్చాత్య ◌ద్వాంసులు వేదాన్ని 'ఆట◌క జీవనం' అన్నారు కదా! అది భారత

◌ద్వాంసులకు తలవొంపులు అయింది. ◌నియోగం ◌ధించినందుకు వారూ సాయణాచార్యులను తిట్టి పోశారు! పాశ్చాత్యులు ఇంకా మనకు ఏలికలు కదా! మనకు వచ్చిందనుకుంటున్న స్వాతంత్ర్యం ఆధ్యాత్మిక అర్థాన్ని తోడడానికి ప్రయత్నిస్తున్నారు ! భారతీయులకు వేదేతర జ్ఞాన ప్రతిపాదక సాహిత్యం అపారం!

సాయణుడు ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం 'ఆముష్మిక ఫల ప్రదములు' అన్నాడు. ఆముష్మికం అంటే పరలోక సంబంధం.

తొలిమూడు వేదాల్లో కూడ నేల◌ద - ఇహలోకంలో - జీ◌ంచే ప్రాణులకు ఇహలోక ఫలితాలు ప్రసాదించబడినవని నా అభిప్రాయం. నేను దర్శించిన వాస్తవం - సత్యం అది. మంత్రం వెదకడం సాధ్యపడడం లేదు కాని 'సకలం పృథ్వి ◌దనే ఉంది - స్వర్గంలో ఏముంది?' అని అర్థం వచ్చే మంత్రం ఉంది.

వేదంలో పరలోకం అంటే స్వర్గం మాత్రమే. ''స్వర్లోవై లోకో నాకః'' అని యజుర్వేదం. నాకం అంటే దుఃఖం లేని చోటు. స్వారాజ్యం ఇంద్రుని రాజ్యం అంటే సుఖ శాంతులున్న

రాజ్యం. మహాత్ముడు కోరింది స్వపరిపాలన మాత్రం కాదు. స్వరాజ్యం అంటే సుఖశాంతులు గల దేశం! మరిన్ని ివరాలకు ఇది సందర్భం కాదు.

భూిి ీద చేసిన సత్కార్యాలకే ఇంద్రునికి ఇంద్రత్వం లభించింది. ఋభువులు మున్నగు వారికి భూిి ీద సాధించిన ిజయాల వల్లనే దేవత్వం లభించింది. కావున ఈ భూిి కర్మభూిి. ఇక్కడ కృషి ీద ఆధారపడి ఫలితాలు లభిస్తాయి.

వేదంలో స్వర్గం పురాణాల్లోని స్వర్గం లాంటిది కాదు. అక్కడ రంభా, మేనక, ఊర్వశి వారి

పొదులుండవు. ఇంద్రుడు నిరంతరం తపస్సులు చెడగొట్టడు. తేపకు రాక్షసులు స్వర్గం ీద దండెత్తురు! పురాణస్వర్గంలో కూడా ఎవడూ ఎప్పటికీ ఉండడు. సంపాదించుకున్న పుణ్యం ఉన్నంత కాలమే! క్షీణే పుణ్యే మర్త్య లోకం ిశంతి - పుణ్యం క్షీణించగానే మానవలోకంలో ప్రవేశిస్తారు.

మన సనాతనులు ప్రతి దానికీ ఆధ్యాత్మ ముద్ర వేశారు. భారత సాహిత్యం సాంతం మానవ జీితం సంపన్నం, సుఖవంతం, శాంతియుతం కావడానికే! స్వర్గ నరకాలు, పాప పుణ్యాలూ ఉన్నా అి మంచిని పెంచడానికి మాత్రమే!

ఆధ్యాత్మికం - ఆముష్మికం మనసునకు సంబంధించింది అనుకోవచ్చు. దేహానికి సంబంధించింది ఐహికం. ఆ దృష్టితో అథర్వ వేదంలో వైద్యం, వాస్తు మున్నగు దేహ సౌఖ్యాలతో పాటు మానసిక ిషయాలు చాలా ఉన్నాయి.

అథర్వవేదం - పేర్లు

అథర్వ వేదానికి బ్రహ్మవేదం - భిషగ్వేదం -క్షత్రవేదం అనే పేర్లున్నాయి. అంగిరో వేద -

అథర్వ వేదం - అథర్వాంగిరో వేదాన్ని గురించి ఇంతకు ముందు తెలుసుకున్నాం.

బ్రహ్మవేదం

"ఋగ్వేదమేవ హోతారం వృణీష్వ. యజుర్వేదం అధ్వర్యుమ్, సామవేదం ఉద్గాతారం.

అథర్వాంగిరో వేదం బ్రహ్మాణం"

ఋగ్వేదంలో హోతను - యజుర్వేదంలో అధ్వర్యును - సామవేదంలో ఉద్గాతను - అథర్వాంగిరో వేదంలో బ్రహ్మను ఏర్పరచుకోవాలి.

అథర్వ యజ్ఞాన్ని బ్రహ్మ అనే పురోహితుడు నిర్వహిస్తాడు. అందువలన అది బ్రహ్మవేదం అయింది.

"యద్ ఋచోధీతే పయసః కుల్యా అస్య పిత్రూన్ స్వధాప్రవహన్తి. యద్ యజూంషి ఘృతస్య కుల్యా. యత్ సోమాని సోమ ఏభ్యః పవతే. యద్ అథర్వాంగిరసో మధోః కుల్యా"

ఋగ్వేద ప్రకారం కర్మ చేసిన వారి పితరులకు స్వధగా పాలనదులు ప్రవహిస్తాయి. యజుస్సుల మంత్రాలకు పితరులకు ఘృత నదులు ప్రవహిస్తాయి. సామవేద కర్మల పితరులకు సోమ నదులు ప్రవహిస్తాయి. అథర్వాంగిరో వేదకర్మ చేసిన వారి పితరులకు మధు నదులు ప్రవహిస్తాయి.

ఏకపాత్ పురుషో యన్ అనుభయ చక్రో వారథో వర్తమానో భ్రేషం న్యేతి. ఏవమాస్య యజ్ఞో భ్రేషంన్యేతి.

వంటి కాలితో మనిషి, వంటి చక్రంతో రథం నడువవు. భ్రష్టం అవుతాయి. అట్లాగే బ్రహ్మవేదంతో కూడని యజ్ఞం భ్రష్టం అవుతుంది.

భిషగ్వేదం - వైద్యవేదం.

"యేధర్వాణస్తద్ భేషజం. యద్ భేషజం తద్ అమృతం. యదమృతం తద్ బ్రహ్మ"

భేషజమే బ్రహ్మ అంటున్నాడు :-

అథర్వణం వైద్యం - చికిత్స - వైద్యమే అమృతం. అమృతమే బ్రహ్మ.

ఆరోగ్యమే బ్రహ్మ!

ఉపవేదాలు నాలుగు - 1. ఆయుర్వేదం, 2.గంధర్వ వేదం 3. ధనుర్వేదం 4. అర్థవేదం.

ఈ నాలుగు ఉపవేదాలకు అథర్వ వేదం యోనిప్రాయంగా కనిపిస్తుంది. 'శాస్త్రయోనితాత్' వేదం శాస్త్రానికి మూలం అవుతుంది. ఆధారం అవుతుంది. శాస్త్రం మాత్రమే కాదు. పురుష ఏ వేదగ్ సర్వం యద్భూతం యచ్చభవ్యం - వేదపురుషుడే సర్వ అగుచున్నాడు - జరిగినది, జరుగనున్నది సర్వం వేదమే!

అథర్వ వేదంలో అనేక చికిత్సలున్నాయి. ఇ౦ రెండు రకాలు : 1 మూలికా చికిత్స 2. అభిచారం.

మూలికా చికిత్స దేహానికి సంబంధించి. వ్యాధి ఉపశమనానికి, నివారణకు, నిర్మూలించడానికీ ఉపయోగపడుతుంది. అభిచారాదులు మనిషిగా మానసికంగా సంతృప్తి పరచడానికి ఉపకరిస్తాయి. ఇ౦ కాస్త మోటుగా, క్రూరంగా కూడా ఉంటాయి ఇ౦ ఇవాళ మనం చూస్తున్న 'చేతబడుల' లాంటి౦. నివారణకు ప్రయోగానికీ ఉపకరిస్తాయి. ఈ వేదంలో ిటికి బహుళ ప్రయోజనాలు కనిపిస్తాయి. యుద్ధాల్లో కూడా శత్రువును బలహీనపరచే ప్రయోగాలున్నాయి. ిటిని పాశ్చాత్యులూ, మనమూ వెక్కిరిస్తాం. కాని ఆధునిక యుద్ధాల్లో సహితం శత్రువును బలహీన పరచే ఉపాయాలను ప్రయోగిస్తున్నారు!

వైద్యంలోనూ, అభిచారంలోనూ బహు విధానాలు చెప్పడం జరిగింది. ఇదీ వెక్కిరింతకు పనికి వస్తుంది. ఆధునిక వైద్య విధానంలో ఒకే మందు అనేక పేర్లతో చలామణీలో ఉంది. దీనికి మూలసూత్రం "లోకోభిన్నరుచిః" ఒక్కొక్కనిది ఒక రుచి. దాన్ని అనుసరించే నరుడు ప్రవర్తిస్తాడు.

పరాత్పరుడు మాత్రమే ఒక్కడు. మిగిలినవన్నీ - ప్రవక్తల సహితంగా - పెక్కులు.

ఈ వేదంలో తొలి సూక్తమే **"మేధాజనన సూక్తం"** ఇది ధారణ శక్తి కోసం చెప్పిన సూక్తం. జ్ఞాపకం పెంచడానికీ, నేర్చిన దాన్ని మరువకుండడానికి చెప్పిన సూక్తం.

యే త్రిషప్తాః పరియన్తి విశ్వారూపాణి బిభ్రతః ।

వచస్పతిర్బలా తేషాం తన్వో అద్య దధాతుమే ॥

విశ్వంలోని రూపాలన్నింటికి మూడు ఏడులే కారణం అవుతున్నాయి. వాచస్పతీ! నీవు సర్వబలాలను నాలో నిక్షిప్తం చేయి.

మూడు అగ్ని, వాయువు, ఆదిత్యులు - సత్వ, రజ, తమో గుణాలు మున్నగునవి. ఏడు సప్తర్షులు, సప్త లోకాలు, సప్త ఛందస్సులు మున్నగునవి.

సకల విశ్వ బలాలను తనలో ప్రవేశపెట్టుమని వాచస్పతిని ప్రార్థిస్తున్నాడు. సమస్త అక్షర రూప జగత్తు తన మనసులో చేరాలని ప్రార్థన.

వాత, పిత్త, కఫాదులు, శ్వాసకాస, గుండెజబ్బు, కుష్ఠు, గుండమాల, మూత్ర కృచ్ఛ్రం, ఉన్మాదం, యక్ష్మ, రాజయక్ష్మ, మున్నగు ఎన్నో వ్యాధులు వాటి చికిత్స వివరించబడింది. అయితే అందులో చెప్పిన మూలికల ప్రస్తుతపు పేర్లు, అవి అందుబాటులో ఉన్నదీ లేనిది తెలియదు. నేడు మూలికా వైద్యం మీద ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. బహుశః వాటిని గుర్తించి వినియోగించడం జరుగువచ్చు.

క్రిములు ఏ!ఏవాటి వలన కలిగే రోగాలు, చికిత్స కూడా చెప్పబడింది :-

దృష్ట మదృష్టమతృహ మథో కరూరమతృహమ్ ।

అల్గణ్డూత్సర్వా న్ఛలూనాన్ క్రిమీన్ వచసాజమ్భయామసి ॥

కంటికి కనిపించే, కనిపించని క్రిములను నాశనం చేస్తున్నారు. రక్త మాంసాలను దూషితం చేసే అల్లండు, శల్గనామక క్రిములను నాశనం చేస్తున్నాను.

ఇహైవ స్తం ప్రాణాపానౌ మాప గాతమితో యువమ్ ।

శరీరమస్యాంగాని జరసేవహతం పునః ॥

ప్రాణ, అపానములారా! ఈ దేహంలోనే ఉండండి. తొందర పడి ిడిచి పోకండి. ఇతని అవయవాల పటుత్వం వార్ధక్యం దాకా ఉంచండి.

క్షత్ర వేదం.

అథర్వ వేదంలో అనేక రాజకీయ ిషయాలున్నాయి. రాజ్యం, రాజ్యాంగం రాజకీయ వ్యవస్థ ివరంగా దర్శనం ఇస్తుంది. సుమతి, సభ, ిశః, రాష్ట్ర, రాజ్యము మున్నగు ివరాలున్నాయి. గ్రామాధికారులు, గ్రామ పాలన ఉన్నాయి. ప్రజా ప్రతినిధులు రాజును ఎన్నుకోవడం, సిుతిలో ప్రసంగాలు ప్రవచనాలూ ఉన్నాయి. సేనలు, యుద్ధాలు అగుపిస్తాయి.

రాజ కర్మాణి

శత్రు హస్తి త్రాసనాని - సంగ్రామ జయ సాధనాని - ఇషు నివారణార్థాని - ఖడ్గాది సకల శస్త్రవారణాని - పరసేనా మోహన ఉద్వేజన, స్తంభన, ఉచ్చాటనాదీని - స్వసేనోత్సహ పరి రక్షణ భయార్థాని - సంగ్రామేజయ పరాజయ పరీక్షార్థాని - సేనా పత్యాది ప్రధాన పురుష జయ కర్మాణి - పరసేన సంచరణ ప్రదేశేష అభిమంత్రిత పాశాసిన ప్రక్షేపణా దీని - జయ కామస్య రాజ్ఞో రథస్యారోహణమ్ - అభిమంత్రిత భేరీ పటహాది సర్వవాదిత్ర తాడనమ్ - సపత్న క్షయ కర్మాణి - శత్రూతాన్సాదిస్య రాజ్ఞః పునః స్వరాష్ట్ర ప్రవేశకాని - రాజాభిషేకః.

త్వాం ిశో వృణతాం రాజ్యాయ త్వాిమాం ప్రదిశః పంచదేిః ।

వర్ష్మన్ రాష్ట్రస్య కకుది శ్రయస్వ తతో న ఉగ్రో ిభజా వసూని ॥

రాజా! నిన్ను ప్రజలు వరింతురు గాక. పంచ దిశల దేవేరులు వరింతురు గాక. రాజ్యానికి మూపురం వంటి ఉన్నత సింహాసనం అధిష్ఠించు. శత్రువులకు ఉగ్రుడవు అగుము. మాకు సంపదలు ప్రసాదించుము.

నక్షత్ర కల్పో వైతానస్తృతీయః సంహితా ిధిః ।

తుర్య అంగిరసః శాంతి కల్పస్తు పంచమే ।

అథర్వ వేద కర్మలను అయిదు వర్గాలుగా ిభజించారు :-

1. నక్షత్ర కల్పం 2. వైతానం 3. సంహితా ిధి 4. అంగిరస కల్పం 5. శాంతి కల్పం.

ఒక్కొక్క వర్గపు కర్మల పట్టిక సుదీర్ఘం అయింది. అి చేయవలసిన, సమయం - ిధి ివరంగా చెప్పబడినాయి. వాటిని ఇక్కడ ివరించడం సందర్భం కాదు. సమంజసం కాదు.

అథర్వ వేదం అనేక ిషయాలను ివరిస్తుంది. వాటిని అన్నింటినీ చెప్పడం కష్టం. అథర్వ వేద అధ్యయనం ిశ్వాసంతోనూ, శ్రద్ధతోనూ చేయాలి. ఇది వచనం. మంత్రానికి అర్థం మాత్రమే. తెలిసికోవడానికి పనికివస్తుంది. దీనికి మంత్ర బలం లేదు. కర్మ చేయదలచిన వారు మంత్రాలతో చేయాలి. చేయించాలి. ఇంత వేదం తెలిసినవారు అరుదు. ఈ గ్రంథం అథర్వ

వేదానికి వచనానువాదం. అందువలన కర్మలను ిశదంగా తెలిసికొంటారు. కావలసిన కర్మను ఎన్నుకొని పురోహితునితో చేయించుకోవచ్చు. పురోహితుడు వేదోక్తంగా చేస్తున్నదీ, లేనిదీ ఈ గ్రంథం వలన తెలుస్తుంది.

వేదాలను వెల్లడి చేయడమే మా సంకల్పం.

శతం జీవ శరదో వర్థమానః శతం హేమన్తా న్ఛతమ్ వసన్తాన్ ।

శతంత ఇన్ద్రో అగ్నిః సంతా బృహస్పతిః శతాయుషా హంషా హర్షమేనమ్ ॥

ఓం శాంతి ః శాంతి ః శంతి ః

యస్య నిఃశ్వసితం వేదా యో వేదేభ్యో % ఖిలం జగత్ ।

నిర్మమే తమహం వన్దే ిద్యాతీర్థ మహేశ్వరమ్ ॥

శ్రీమదాంధ్ర వచన అథర్వ వేద సంహిత

మొదటి కాండ

మొదటి సూక్తము - మేధా జననము -1

యే త్రిషప్తా ః పరియన్తి ిశ్వారూపాణి భిభ్రత ః ।

వాచస్పతిర్బలా తేషాం తన్వో ిఅద్యదదాతు మే ॥

1. త్రిసప్తలు ిశ్వరూపధారులై ఉన్నారు. సర్వత్ర పరివ్యాప్తులై ఉన్నారు. వాచస్పతీ! వారి సమస్త బలములనూ నా యందు ప్రవేశపెట్టుము.

వ్యాఖ్య : సృష్టియందు త్రిసంఖ్యలం ఉన్నం. 1. భూలోక, భువసర్లోక, సువర్లోకములు. 2. వానికి అధిష్ఠాతలగు అగ్ని, ఆదిత్య, వాయువులు. 3. సత్వరజస్తమోగుణములు. 4. బ్రహ్మ, ిష్ణు మహేశ్వరులు.

సృష్టియందు సప్త సంఖ్యాకములు ఉన్నం.

1. సప్తర్షులు 2. సప్తగ్రహములు, 3. సప్తమరుత్తులు, 4. సప్తలోకములు 5. సప్తఛందములు.

అట్లే 73 = 21 సంఖ్యాకములు కూడ ఉన్నవి.

1. 7 గ్రహములు + 7 గురు ఋషులు + 7 మరుద్గణములు = 21

2. 12 మాసములు + 5 ఋతువులు + 3 లోకములు + ఆదిత్యుడు = 21

3. దేహమునకు ఆధార భూతములగు 5 భూతములు + 5 ప్రాణములు + 5 జ్ఞానేంద్రియములు + 5 కర్మేంద్రియములు + 1 అంతః కరణము + 21

సృష్టి సాంతము 3, 7, 21 పైంద ఆధారపడి ఉన్నది. వాక్కులకు ప్రభువు వాచస్పతి. ఆ సృష్టియందలి సమస్త బలములను తనయందు ప్రవేశపెట్టుమని వాచస్పతిని ప్రార్థించుచున్నాడు.

2. వాచస్పతీ! మంచి మనసుతో మరల మరల వచ్చేయుచుండుము.

వాచస్పతీ! నాకు ఆనందము కలిగించుము. నేను విన్నది నాలోన నిలుచును గాక.

వ్యాఖ్య :- మొదటి మంత్రమును వాచస్పతిని సమస్త బలములు ప్రసాదించమని ప్రార్థించినాడు. బలములు క్షయములు. అందువలన మరల మరల వచ్చేయ మనుచున్నాడు. అదియు మంచి మనసుతో రమ్మనుచున్నాడు.

బుద్ధిజనకుడు వాచస్పతి. అతనిని ప్రార్థించి వసోష్పతిని ప్రార్థించుచున్నాడు. వసుపతి ధనపతి అగును. అతని భౌతిక సంపదలు ప్రసాదించి పరమానందము కలిగించమని ప్రార్థించుచున్నాడు.

ఇహ వాచస్పతిని, వసోష్పతిని తనకు వారు కలిగించిన వానిని తనయందు స్థిరపరచుమని ప్రార్థించుచున్నాడు.

వచ్చిన ప్రతిది పోవలసినదే. ఇది ప్రకృతి నియమము. అట్లుకాక తనయందు చేతిన బుద్ధి బలమును సంపదను తనయందే నిలుపుమని ప్రార్థన.

3. వాచస్పతీ! ధనస్సు రెండు కొనలను అల్లె త్రాడు కలిపినట్లు నాకు ఇహ పరములను కలిగించుము. మయ్యే వాస్తు మయి శ్రుతమ్. అట్లు నాకు కలిగినవి నా యందే నిలుచును గాక.

వ్యాఖ్య :- జీవితమును వెదురుబద్దకు ఇహ, పరములను అల్లెత్రాడు కట్టినపుడే ధనస్సు వలె అది ప్రయోజనకరమగును. దానికి బుద్ధి తోడైనపుడు మాత్రమే జీవితము ధనస్సు వలె విస్తరిల్లును.

కావున జీవితమునకు ఇహ, పర సుఖములు వానిని విస్తరింపచేయు బుద్ధి అవసరము. ఏది లోపించినను అది వెదురు బద్ద మాత్రమగును.

4. మేము వాచస్పతిని మావద్దకు ఆహ్వానించుచున్నాము. వాచస్పతీ! ఫలప్రదానమునకు మమ్ము నీ వద్దకు పిలుచుకొనుము. నీ అనుగ్రహమును మేము శ్రుతులను చదువుదుము గాక. చదివినవి మరువకుందుము గాక.

వ్యాఖ్య : జ్ఞానము కలిగించుము. కలిగించిన జ్ఞానమును తరుగనీయము.

'శ్రుతి' వేదమగును. వేదముల జ్ఞానము కలిగించుమని అర్థము. " అనన్తా వై వేదాః " వేదములు అనంతములు. అనంతమగు జ్ఞానము కలిగించుమని ప్రార్థన.

రెండవ సూక్తము - విజయ సూక్తము - 2

1. బాణపు తండ్రియు, మహావర్షహర్షము కలిగించు పర్జన్యుని ఎరుంగుదుము. ఈ బాణపు తల్లియు విశాలమగు పృథ్విని మేము ఎరుంగుదుము.

వ్యాఖ్య :- యుద్ధపు బలము వర్షము - భూమి మీద ఆధారపడిన విషయము మొదట గ్రహించవలసి ఉన్నది. ఆయుధమున వర్షబలము, భూమి బలము చేరవలసి ఉన్నది.

ఆహారబలము లేని అయుధము విజయము కలిగించజాలదు. ఇది నిత్య సత్యము.

2. శత్రువు చేతి బాణమా! మము విడువుము. అవనతసమగుము. మా శరీరములను శిలలవంటి గట్టి వానిని చేయుము.

శత్రువులను స్తంభింపచేయు ఇంద్రా! మా శత్రువులను వారు తలపెట్టు అపకారములను తొలగించుము.

వ్యాఖ్య :- ఘృత, సత్తు హోమము చేసినాను. కావున నీ బాణము నా మీద పనిచేయదు. లొంగిపొమ్ము.

అది కుదరకున్న నా దేహమును శిలవలె బాణమునకు అభేద్యమగునట్లు చేయుము.

ఆ రెండు కుదరనిచో శత్రువును స్తంభింపచేయు ఇంద్రుడు శత్రువును తొలగించవలెను.

ఇవి శత్రువును జయించు ఉపాయములు.

3. వృక్షరూపమే ధనుర్దండము. దానిని పట్టుకొని ఉన్నది అల్లెత్రాడు. దానిలో సంధించిన శరము మిరుమిట్లు గొలుపుచు మా మీదకు వచ్చుచున్నది. ఇంద్రదేవా! వెలుగులు చిమ్ము ఆ శరమును మాకు తాకకుండా తప్పించు.

మరొక అర్థము

శత్రురాజు వృక్షము వంటివాడు. నీడ కొరకు వృక్షచ్ఛాయను ఆశ్రయించిన గోవుల వలె శత్రుసేన అతనిని ఆశ్రయించి ఉన్నది. ఆ సేన చేతులందు బాణములు, కళ్లతో లక్ష్యము చేసి ంరుంట్లు గొలుపు శరములు నా ందకు ండుచుచున్నం. ఇంద్రదేవా! వెలుగులు చిమ్ము ఆ శరములను మాకు తాకకుండ తప్పించుము.

వ్యాఖ్య :- పై రెండు మంత్రములు గలించకున్న ఇంద్రనే 'నీవేతప్ప ఇతః పరంబెరుగ' అని శరణు వేడుచున్నాడు.

4. భూమ్యాకాశముల మధ్య వెదురు గడ నిటారుగా నిలిచి ఉండును. మనిషిని క్రుంగ దీయు జ్వరము, అతిసారము, అతిమూత్రము ముంజా రజ్జు బంధనమునకు లొంగి మనిషిని నిటారుగా నిలుపును గాక.

వ్యాఖ్య - మూత్రపురీషము నిలిచి పోయినంత మేహమును హరించు కరక్కాయ, కర్పూరము కట్టవలెను.

2. ఎలుక తిరిగిన నేలంద నిలపెట్టవలెను.

3. పెరుగులో మధించిన జీర్ణ 'మందవృక్ష' పు ముక్కలను తినిపించవలెను.

4. ఏనుగు, గుర్రపు స్వారి చేయించవలెను.

5. బాణము సంధింప చేసి ండిపించవలెను.

6. మూత్రనాళికలోనికి లోహశలాకను దూర్చవలెను. ఆధునిక వైద్యమును ఈ పద్ధతి అమలులో ఉన్నది. ఇది ఒక ంధపు శస్త్రచికిత్స.

మూడవసూక్తము - ఆరోగ్య సూక్తము- 3

1.ంద్మా శరస్య పితరం పర్జన్యంశతవృష్ణ్యమ్।

తేనాతేతన్వే 3 శం కరం పృథివ్యాంతే నిషేచనం బహిష్టేఅస్తు బాలితి ॥

శరముయొక్క పిరుడు శతవృష్టియగు పర్జన్యుడనిమాకు తెలియును.మూత్రరోగీ! నీ బాధకుఉపశమనము కలిగింతును.

నీరోగము నేల పాలుఅగును గాక. నీ మూత్రముధ్వని చేయుచుబయట పడునుగాక.

2.ంద్మా శరస్య పితరం ంత్రంశతవృష్ణ్యమ్। తేనా తే తన్వే3 శం కరం పృథివ్యాంతేనిషేచనం బహిష్టేఅస్తు బాలితి ॥

పైమంత్రపు"పర్జన్యుని" స్థానమున"మిత్రుని" తప్ప అర్థముఅదియే. వరుణం- చన్ద్రం - సూర్యమ్అని తదుపరి మూడుమంత్రములుఅట్టివే.

3.విద్మా శరస్య పితరం మిత్రంశతవృష్ణ్యమ్।

తేనాతే తన్వే 3 శం కరంపృథివ్యాంతే

నిషేచనంబహిష్టే అస్తుబాలితి

4. విద్మాశరస్య పితరం మిత్రంశతవృష్ణ్యమ్

తేనాతే తన్వే 3 శం కరంపృథివ్యాంతే

నిషేచనంబహిష్టే అస్తుబాలితి ॥

5. విద్మాశరస్య పితరం మిత్రంశతవృష్ణ్యమ్।

తేనాతే తన్వే 3 శం కరంపృథివ్యాంతే

నిషేచనంబహిష్టే అస్తుబాలితి ॥

వ్యాఖ్య:-మూత్రరోగిని మబ్బులో,వానలో, వెన్నెలలో,ఎండలో ఉంచి చేయుచికిత్స వలెఉన్నది.

6.మూత్రరోగీ! నీ ఆంత్రములందు,పార్శ్వములందు మూత్రకోశమునమూత్రము నిలిచిఉన్నది.

"ఏవాతేమూత్రం ముచ్యతాంబహిర్బాలితిసర్వమ్" ॥ ఆ మూత్రమంతయుచప్పుడు చేయుచుబయట పడునుగాక.

7.నిలువ నీటికికాలువ ఏర్పరచినట్లుమూత్ర నాళాన్నిభేదిస్తున్నాను.

"ఏవాతేమూత్రం ముచ్యతాంబహిర్బాలితిసర్వమ్"

8.సముద్రమునకుచేరునది విశాలమైనట్లునీ మూత్రాశయ ద్వారముతెరచినాను.

"ఏవాతే మూత్రంముచ్యతాం బహిర్బాలితిసర్వమ్"

9.ధనస్సు యొక్కఅల్లెత్రాటినివదిలిన బాణముశర వేగమున లక్ష్యముచేరినట్లు

"ఏవాతే మూత్రంముచ్యతాం బహిర్బాలితిసర్వమ్"

వ్యాక్య:- నాకుమూత్రము బిగపట్టుటతెలియును. దానినిఎంతో అందముగా ంవరించినాడు.ప్రతి మూత్రరోగి,చికిత్సకుడు ఇట్లేప్రార్థింతురు.

నాలుగవదిజలసూక్తము - 4

1.జలములు మాతృమూర్తులు- భగినులు. అం హోమద్రవ్య యుక్తములైప్రవహించుచున్నం.అం తేనె, పాలతో కలియుచున్నం.

2.వృష్టి రూపమున ద్యులోకమునుండి వచ్చునదియు,జగత్కళ్యాణకారకమగు జలముసూర్య మండలమునఉన్నది. సూర్యుడు సహితముజలములతోకూడి ఉన్నాడు. ఆ సమస్తజలములు మాఅధ్వరమున సంప్రీతముచేయును గాక.

3.మా గోవులు నీరు త్రాగుస్థలమునకు దేంరూపమగుజలమును ఆహ్వానించుచున్నాను.

జలదేంహంస్సు ఆజ్యాదులనుఅందించును గాక.

4.జలమున అమృతముఉన్నది. జలమునఓషధులున్నం. జనులారా!ఆ నీరు త్రాగండి.

ఆరోగ్యవంతులుకండి. అమృతమూర్తులుకండి. అశ్వములారా! ఆ జలప్రభావమునంరు బలవంతులు,వేగవంతులు కండి.గోవులారా! ఆ నీరు త్రాగింరు బలవంతులు,క్షీరవతులు కండి.

ఐదవసూక్తము - 5

1.జలములారా! ంరుసుఖములు కలిగించువారు.మాకు అన్నము కలిగించుసమర్థులు అగుదురుగాక. మమ్ము మహాజ్ఞానయోగ్యులను చేయండి.

2.జలములారా! ఈ లోకమునం యొక్క రసములుపరమ సుఖ స్వరూపలుఅగుచున్నం. తల్లులుపిల్లలకు చిన్నిచ్చినట్లు- మాకు ం రసములు అందించండి.

3.జలమా! ఏ పాపమునాశనమగుటకు నీవుమాకు ప్రేరణ కలిగించుచున్నావో,ఆ పాప క్షయమునకు గానునిన్ను తలచుచున్నాను.మాకు ఉత్పాదక శక్తి కలిగించుము.

4.జలము ధనములకుప్రభువు. కోరికలుతీర్చునది. అట్టిజలమును ఔషధముఅర్థించుచున్నాము.

ఆరవసూక్తము - 6

1.జలదేం మా అభియజనమునకుశుభము కలిగించునుగాక. మాకు పాన యోగ్యముఅగును గాక. మా వ్యాధులనుఉపశంంప చేయుటకుమా ముందు ప్రవహించునుగాక.

2. నాతోసోమము అన్నది:-"నీటిలో సమస్తభేషజములుఉన్నవని, లోకములకుశుభములు

కలిగించుఅగ్ని సహితముజలములందున్నాడని."

3.జలమా! వ్యాధినివారకములకు ఔషధములనునా దేహమందుప్రవేశపెట్టుము.నన్ను చిరకాలముసూర్యుని దర్శించు వానినిచేయుము.

4.మరుభూ౦లోనిజలము మాకు సుఖప్రదమగునుగాక. జలప్రదేశమందలిజలము సుఖప్రదమగునుగాక. నదులు, చెరువులనుంచి కుండలో ఇంటఉంచిన జలముసుఖప్రదమగునుగాక. వర్షజలముసహితము మాకుసుఖము కలిగించునుగాక.

రెండవఅనువాకము

మొదటిసూక్తము - అపనోదనసూక్తము - 7

1.అగ్నిదేవా! నమస్కరించినంతరాక్షస వధ చేయువాడవుకదా! నిన్ను మేముస్తుతించుచున్నాము.రమ్ము. రాక్షస వధగా౦ంపుము.

2.అగ్నిదేవా! నీవు పరమేష్ఠి౦.జాత వేది౦. సమస్తజనులను నీవశమున ఉంచుకున్నవాడవు.౦చ్చేయుము. మాహ౦ని సే౦ంపుము.బలశాలి౦ అగుము.రాక్షసులను ఏడిపించుము.

3.సర్వభక్షక అగ్నీ! ఎందుకుఆలస్యము? రాక్షసులనుఅంతమొందించుము.తదుపరి ఇంద్ర సహితుడవైమా ఘృతాది హ౦స్సులుఅందు కొనుటకు ౦చ్చేయుము.

4.అగ్ని దేవా! దేవతలందరికన్నముందే రాక్షసులనుదండించ నారంభించుము.తదుపరి

ప్రశస్తిబాహు బలశాలిఇంద్రుడు వారిని తరి౦వేయును గాక. అప్పుడుయాతనలు పెట్టువారుపేర్లు చెప్పుకొని పారి పోవుదురుగాక.

5.అగ్నీ! నీ శౌర్య పరాక్రమములనుచూచుచున్నాము.నీవు సమస్తము తెలిసినజాతవేది౦. నరులచేష్టలను ఎరుగున్నచక్షువవు. మమ్ముమరల బాధించవలదని యాతుధానులనుఆజ్ఞాపించుము. నీఆజ్ఞచొప్పున రాక్షసులుఏడ్చుచు తమపేర్లు చెప్పుకొని

ఇచటికివచ్చి ధ్వంసమగుదురుగాక.

6.జాతవేద అగ్నీ!నీవు మా గ్రహపీడలుదూరము చేయవలసినవాడవు. కోరికలు తీర్చవలసినవాడవు.అనర్థములు నివారించవలసినవాడవు.మాకు దూతవై రాక్షసులనునాశనము చేయుము.

రెండవసూక్తము - 8

1. నదితన ప్రవాహవేగమున వెదురునుఅన్య ప్రదేశమునకు

చేర్చును.అగ్నియు అట్లే మాహంస్సులు అందుకొనిరాక్షసులను అన్య దేశమునకుచేర్చును గాక. అభిచార హోమము ఫలించనిస్త్రీ, పురుషులు ఇచటికిచేరి అగ్నిని స్తుతింతురుగాక.

వ్యాఖ్య:- అభిచారము ఫలమైనయజమానికి హానికలుగును. రాక్షస బాధహెచ్చును.అట్టి వారు రాక్షసులులేని చోట అగ్నినిఆరాధించిన బాధలుతొలగును.

2.బృహస్పతిమున్నగు దేవతలారా!ఇతడు బాధితుడైయమ్ము స్తుతించుచువచ్చుచున్నాడు.అతనిని ీ వానిగా భాంచండి.అగ్ని సోములారా! రక్షించండి.

మరొకఅర్థము.

అగ్నిసోమ దేవతలారా!ఈ రాక్షసుడు యమ్ములనుచూచినాడు. బెదిరినాడు.యమ్ము స్తుతించుచుీ వద్దకు వచ్చుచున్నాడు.వాడు మాకు శత్రువనిగ్రహించండి.బృహస్పతీ!నీవు వానిని వశపరచుకొనుము.

3.అగ్నీ! నీవు సోమ పానముచేయువాడవు.రాక్షసులను పుత్రపౌత్ర సహితముగవధించుము.మాకు అభీష్ట ఫలములనుప్రసాదించుము. మాశత్రువు నీకు భయపడినిన్ను స్తుతించుచున్నాడు.వాని కుడి కంటిని పెరికివేయుము. వాని నికృష్టపుఎడమ కంటిని పొడిచివేయుము.

4.అగ్ని దేవా! నీవు సర్వముతెలిసిన వాడవు.ఈ రాక్షసుల - వారి పుత్రపౌత్రుల - జన్మస్థానము నీకు తెలియును.

అగ్నీ!నీవు మంత్రములచేవర్ధిల్లుము. ఆ రాక్షసులనుసమూలముగా ధ్వంసముచేయుము.

మూడవసూక్తము - 9

నియోగము:-1. సర్వ సంపత్కర్మలందువాసిత యుగ్మ కృష్ణాలమణినికట్టవలె. తల్లి,దూడ ఒకే రుపము గలఆవుపాలతో అన్నమువండవలెను.ఆ అన్నమున మనిషిబొమ్మ గీయవలెను.దానిని భక్షించవలెను.

2. త్రయోదశినుంచి మూడు రోజులుమణిని పెరుగు, తేనెగల పాత్రలో ఉంచవలెను.నాలుగవ రోజు మణినికట్టుకొని పెరుగు, తేనెతినవలెను.

3. శత్రువుచేరాజ్యము నుండితరిం వేయబడినరాజును అతని రాజ్యమునమరల చేర్చుటకుకోసిన చోట పెరిగినధాన్యపు అన్నమునుఈ సూక్తముచే తినిపించవలెను.

4. ఆయుష్యముకోరువాడు రెండు నీలమణులనుఅన్నముతో ఉడికించవలెను.మణిని కట్టుకొనిఅన్నము తినవలెను.

5. ఉపనయనమునవటువు అనుమంత్రణమునఈ సూక్తము ొనియోగమగును.

6. ఐరావతిగజక్షయమున పనికివచ్చును.

7. పుష్పాభిషేకమునవాడబడును.

1.ఇతడు సంపదలుకోరుచున్నాడు. వసువులు,ఇంద్రుడు, పూష, వరుణుడు,ొత్రుడు అగ్ని అతనికిసంపదలు కలిగింతురుగాక. అర్యమ, ఆదిత్యులు,సకల దేవతలుఇతనికి

వర్చస్సుకలిగింతురుగాక.

2.దేవతలారా! సూర్యుడు,అగ్ని, హిరణ్యజ్యోతులు ఇతనిఅధీనమునందుఉండునట్లు శాసించండి.శత్రువులు నికృష్టులుఅగుదురు గాక. దుఃఖముఎరుగని స్వర్గమునకు ఇతనినిఎక్కించండి.

3.జాతవేద అగ్నీ!మంత్రములవలన నీవు దేవతలకుపాలు మున్నగు హొస్సులుఅందించుచున్నావు.ఇతడు సంపదలుఅర్థించుచున్నాడు.ఆ మంత్రములతోనేఇతనిని ఈ లోకమునవర్థిల్లచేయుము.సమానులందు ఇతనినిశ్రేష్ఠుని చేయుము.

4.అగ్నీ! నేను నీ భక్తుడను.నీ అనుగ్రహమునశత్రువుల యజ్ఞాదులుహరించినాను.శత్రువుల ధనములను,ప్రాణములనుహరించినాను.శత్రువులు నా అధీనులుఅగుదురు గాక.

దేవతలారా!ఇతనిని ఉత్తమమగుస్వర్గమునకు ఎక్కించండి- "బాకమధిరో హేయమ్"

నాలుగవసూక్తము - 10

జలోదరనివారణకు 21 దర్భలకట్ట,ఇంటి గడ్డితో " అయందేవానాం " మంత్రములుచదువుచు తలస్నానముచేయించవలెను.

1.దేవతలందరిలోవరుణుడే పాపులనుదండించువాడు.అందువలననేఅతడు దీప్తుడు.సత్యములు వరుణునిఅధీనమున ఉన్నొ.నేను వరుణుని స్తుతించినాను.సంతుష్టుని చేసినాను.శక్తిమంతుడనుఅయినాను. వరుణుని క్రోధమునజలోదరము కలిగినవానికినయము చేయుచున్నాను.

2.వరుణదేవా! నీవుసమస్త ద్రోహులనుఎరింగిన వాడవు. నీ క్రోధమునకునమస్కరించుచున్నాను.నీ వద్దకు వేలమందిని పంపుచున్నాను.వారిని ఆరోగ్య వంతులనుచేసి శతశరత్తులఆయువు ప్రసాదించుము.

3.జలోదరరోగీ! నీవుఅబద్ధము ఆడినావు.అసత్యము మహాపాపము.అదే జలోదర కారణము.రాజగు వరుణుడుసత్య భాషి. అట్లయిననునిన్ను వరుణునిజలోదర వ్యాధినుంచి ంముక్తి కలిగింతును.

4.జలోదర రోగీ! వైశ్వానరునకుహితుడగు వరుణునినుండి నిన్ను ంముక్తునిచేయుచున్నాను.వరుణదేవా! నా స్తుతులుంనుము. సంతోష పడుము.నీ కింకరులకు ఇతనినిబాధించవలదనిశాసించుము.

ఐదవసూక్తము - 11

ంనియోగము:-

ఈ సూక్తముచేగర్భిణి తలంంద " సంపాభిహుత" ఉష్ణజలమునుపోయవలెను.శాలా గ్రంథింమోచన,యోక్త్రబంధనాదిసుఖప్రసవ పుత్రజనన కర్మలుఆచరించవలెను.

1. పూషదేవా!ఇది ప్రసవ కర్మ. ఆర్యమ,వేధ హోతలైనీకు వషట్కారమునహం అందింతురుగాక. ఈ స్త్రీకి సుఖప్రసవముఅగును గాక. ప్రసవ సంబంధఆటంకములు తొలగిపోవున గాక.

2. దింయందలి నాలుగుదిశలు, భూం యందలినాలుగు దిశలు, దేవతలుఈ గర్భముతో కూడి ఉన్నారు.ఇప్పుడు ఆ దేవతలేగర్భము నుండి బయటపడుటకు తెర తొలగింతురుగాక.

3. సూషదేవతా!మాంని వేరు చేయుము.మేము సహితముసుఖప్రసవము కొరకుగమన మార్గమునువెల్లడి చేయుచున్నాము.

సుఖప్రసవదేం! నేను చేయునట్టిఈ సుఖప్రసవ కార్యమునకుప్రసన్నవగుము.గర్భిణి యొక్కసంధి బంధములనుండువుము.

సూతిమారుత దేం! గర్భముఖమునుదిగువకు ప్రేరేపించుము.

4. ప్రసంనీ!'మాం' మాంసము కాదు.దానికి ధాతువులు,స్నాయువులతో సంబంధములేదు. అది నీటినాచు వంటిది.అట్టి మాం కుక్కలుతినుటకు క్రిందపడిపోవును గాక.

(అందువలననీ బలము తగ్గదుఅని.)

5. గర్భిణీ!నేను నీ యోనిని శిశునిర్గమన యోగ్యముచేయుచున్నాను.నిర్గమన ప్రతిబంధకములగునాడులకు వ్యాప్తి కలిగించుచున్నాను.తల్లిని బిడ్డనువేరువేరు చేయుచున్నాను.బిడ్డనుండి మాంనితొలగించుచున్నాను.మాం క్రింద పడునుగాక.

6. గర్భమునఉన్న శిశువా! నీవు గాలివలె,మనసువలె,ఆకాశమున ఎగురు పక్షులవలె నిరాటంకముగపది నెలలు తల్లికడుపున ఉండి మాంసహితముగగర్భము నుండి వెడలము

వ్యాఖ్య- ప్రసంచు తల్లికివైద్యులు సమస్తముంవరించుచున్నారు.భయము పొగొట్టుచున్నారు.వాస్తవములు చెప్పుచున్నారు.

మూడవఅనువాకము

మొదటిసూక్తము - 12

ంనియోగము:-

1. వాతపిత్తకఫ వ్యాధులందుమేద, తేనె, నేయి,నూనె త్రాగించునపుడుపఠించదగినది.

2. దుర్దినము,అతివృష్టి నివారకము.

3. వ్యాధులందుమూడవ మంత్రముచేసంపాతాభిమంత్రణద్వారమున సంస్కరించబడిన కుండలోనిజలమును వ్యాధిగ్రస్తుని ంద చల్లవలెను.

1. సూర్యుడుజరాయుజుడు.తొలుత పుట్టినవాడు. వర్షము కలిగించువాడు.వాయువేగవంతుడు.ఉరిు ఉరిు వర్షించువాడు.అతడు వాత, పిత్త,కఫముల వలనకలిగిన రోగములునివారించి దేహమునకుసుఖము కలిగించునుగాక.

మరొకఅర్థము

సూర్యుడుఅకుటిల భావమునడచువాడు. అతడేఅగ్ని, వాయువు, చంద్రులందుఉన్నాడు. అతడు తనతేజమునవాత, పిత్త, కఫములవలన కలిగినవ్యాధులను నివారించిదేహమునకుసుఖము కలిగించునుగాక.

2. అంగాంగములందుప్రాణరూపమున ఉన్నసూర్యదేవా! వ్యాధులనునివారించమని నీకు నమస్కరించుచున్నాము.హంస్సు అర్పించుచున్నాము.నీకు అనుచరులు, నీకుసంప వర్తులకు కూడహంస్సులు అర్పించిసేంంచుచున్నాము.

3. సూర్యదేవా!ఇతనిని "శీర్షక్తి" అనుశిరోవ్యాధి బాధించుచున్నది.దానినుండి ంముక్తికలిగించుము. ఇతనిహృదయమున,కంఠమున కఫము చేరిదగ్గు కలిగించుచున్నది.ఇది సకల సంధులందుదూరినది. దీనినుండింముక్తి కలిగించుము.

దేవా!వాత, పిత్త, శ్లేష్మవ్యాధుల నుండినరులకు ంముక్తి కలిగించుము.ఆ వ్యాధులను

నరసంచారములేని అరణ్యములకు,పర్వతములకు పంపుము.

4. శంమేపరస్మైగాత్రాయ శమస్త్వవరాయ మే ।

శంమేచతుర్భ్యో అంగేభ్యఃశమస్త తన్వే3మమ॥

నాశరీరపు పై భాగమునకుసుఖము కలుగునుగాక. క్రింది భాగమునకుసుఖము కలుగునుగాక. నా యొక్క నాలుగుఅవయవములకు- 2 కాళ్లు 2చేతులు- సుఖము కలుగునుగాక. నా తనువునకుసుఖము కలుగునుగాక.

రెండవసూక్తము - 13

1. పర్జన్యా!నీ మెరుపునకు నమస్కారము.నీ ఉరుములకు నమస్కారము.నష్టము కలిగించవలదనిపిడుగులకు నమస్కారము.

2. పర్జన్యా!నిన్ను స్తుతించనివారిని పిడుగుచే భయపెట్టుచున్నావు.అకాలవర్షము కలుగకుండచేయుచున్నావు.నీకు నమస్కారము. నీవుమాకు, మా పుత్ర, పౌత్రాదులకుసుఖము కలిగించుము.

3. పర్జన్యా!నీకు నమస్కరించుచున్నాము.నీ ఆశని ఆయుధమునకునమస్కరించుచున్నాము.నీవు నివసించు గుహ్యస్థానమును మేముతెలుసుకున్నాము." సముద్రే అంతర్నిహితాసినాభిః" అంతరిక్షము నందలిజలధిలో నీవునాభిస్థానమవైఉన్నావు.

వ్యాఖ్య- అంతరిక్షమందలిజలమును కూడయాస్కుడు సముద్రముఅన్నాడు.

సమస్తనాడులకు 'నాభి'కేంద్రమగును. అట్లేపర్జన్యుడు సమస్తమేఘములకు నాభిస్థానమగుచున్నాడు.

4. అశనీ!దేవతలు దానాదిగుణవంతులు.వారు తమ శత్రువులనుహింసించుటకునిన్ను బాణ రూపమునకలిగించుము. ఆకసమునఉరిఌ మా భయముపోగొట్టుము. " నమోఅస్తు దివే " దివ్యఅశనీనీకు నసస్సులు.

మూడవసూక్తము - 14

దౌర్భాగ్యముకలిగించుటకు స్త్రీపురుషుల మాల్యాదులనుఖననము చేయుపద్ధతి.

1. జనులుపూసిన చెట్ల పూలుత్రెంచుకుందురు.అట్లే నేను ఇష్టపడనిస్త్రీ యొక్క భాగ్యముఆమె శరీర సౌందర్యమునుఈ మంత్ర ప్రభావమునగ్రహించుచున్నాను.నేలలోన మూలముకలిగి కదలని పర్వతమువలె ఆమె పుట్టింటఉండును గాక.

2. సోమరాజా!ఈ కన్యను ముందునీవు గ్రహించినావు.ఇప్పుడు ఈమె దౌర్భాగ్యురాలుఅయినది. ఈమె తల్లిదగ్గరగాని, తండ్రి దగ్గరగాని, సోదరుని దగ్గరగాని ఉండి పోవును గాక.

3. సోమరాజా!ఈమె నీ వధువు.కులమును కాపాడునది.ఈమెను తిరిగి నీకు వప్పగించుచున్నాము.ఈమె తల నేలరాలునంత వరకుపితృగృహముననివసించును గాక.

4. అబలా!అసిత, గయ, కశ్యప ఋషులమంత్రములచేనీ భాగ్యమును- ఆడవారు ఇంట

ధనవస్త్రాదులనుభద్ర పరచినట్లు- భద్రపరచుచున్నాను.

నాలుగవసూక్తము - 15

ినియోగము:c

సర్వపుష్టికర్మయందు ుశ్రధాన్యపుచరు భక్షణమున,తేనె కలిపినసత్తు భక్షణమున,

లక్ష్మీకరుణమున ినియోగము.

1. మందగమనలగునదులు మాకు అనుకూలముగాప్రవహించునుగాక. వేగవంత వాయువుమాకు అనుకూలముగ ీచును గాక. పక్షులు మాకుఅనుకూలముగ ప్రవర్తించునుగాక. నదులు, వాయువుపక్షులు మా కోరికలు తిర్చునుగాక. ఘృత దుగ్ధాదులనుప్రవహింపచేసిదేవతల కోరికలుఅగ్నిలో ఆహుతిచేయుచున్నాను.దేవతలు ప్రత్యక్షముగస్వీకరింతురు గాక.

2. దేవతలారా!ిచ్చేయండి. ఇచటపాలు, నేయి పారుచున్ని.స్తుతులు గానముచేయపడుచున్ని.ఈ యజమానికి పశుసమృద్ధి,ధన సమృద్ధికలిగించండి.

3. నేలీదపారు నదులు, నిరంతరముప్రవహించుజీవనదులుకలిసి ప్రవహించుచున్ని.ఈ జలప్రవాహములుమాకు గోవులను,హిరణ్యములనుకలిగించును గాక.

ఐదవసూక్తము - 16

ినియోగము:-

శత్రువునకుమరణము కలుగుటకుఅభిమంత్రితమైనసీసపు పొడి కలిపిన అన్నమునుతినిపించవలెను.ఆభరణములనుతాకవలెను. ిరిగిన- ిరిచిన కాదు - వెదురుకర్రతో కొట్టవలెను.

1. భక్షించుటయేస్వభావముగా గలరాక్షసపిశాచాదులు మనుష్యులనుచంపుటకు అమావాస్యనాటి రాత్రి తిరుగుచుందురు.కావున రాక్షసులనువధించు తురీయఅగ్ని మాకు అభయముఇచ్చును గాక. రాక్షసపిశాచాదులనువధించును గాక.

వ్యాఖ్య- "అమా సహ వసతఃఅస్యాం తిథౌ సూర్య చంద్రమసౌఇతి అమావాస్యా " - సూర్యచంద్రులు ఒకే రాశియందు ఉండు రాత్రిఅమావాస్య అగును. అమావాస్యమాసాంతపు. తిథి

వెన్నెలఏ మాత్రము ఉండనట్టిరాత్రి.

2. సీసమునాకు సంబంధించినదిఅనుచున్నాడు వరుణుడు.అగ్ని సీసమును కాపాడుచున్నాడు.ఇంద్రుడు సీసమునునాకు ప్రసాదించినాడు.సాధకులారా! సీసము రాక్షససంహారమగు చున్నది.

3 ఈసీసము రాక్షస పిశాచాదులకదలికను నిర్బంధించును.అడ్డుకొనుటయేకాదు - వారిని తొలగించును.కావున ఈ సీసముతో పిశాచాదులవలన కలుగు బాధలనుతొలగించుచున్నాను.

4. నీవుమా గోవులను హింసించుట,మా అశ్వములను హింసించుట,మా ప్రజను హింసించుటవలన మాకు శత్రువవుఅయినావు. అట్టి నిన్నుమా సంతానమునుహింసించ కుండుటకుసీసముతో కొట్టుచున్నాము.

నాలుగవఅనువాకము

మొదటిసూక్తము - 17

ినియోగము:-

కత్తిమున్నగు వానితో తెగిరక్త స్రావము జరుగుచున్నపుడు- స్త్రీకి రజస్సు అధికముగస్రించునపుడు.

5గణపులకర్రను రక్తస్రావముజరుగుచోట అభిమంత్రించవలెను.దారిదుమ్ము, తడిఇసుక చల్లవలెను.ఎండిన బురద కట్టవలెను.

1. స్త్రీయొక్క రక్తస్థానమునుండి వ్యాధి కారణముగరక్తము నిరంతరముస్రించుచున్నది.మేము చేసినచికిత్స వలనఆ వ్యాధి యొక్క బీజమునష్టపడును. గాక సోదరులులేని యువతితండ్రి ఇంటనేఉన్నట్లు రక్తముతన స్థానముననిలుచును గాక.

వ్యాఖ్య:-తోబుట్టువులగుఅన్నదమ్ములులేని ఆడపిల్లలుపుట్టింటనే ఉండిపుత్రవతులైపితరులకు పిండ ప్రదానముచేయుదురని యాస్కునినిరుక్తము. అతడు"దాక్షిణాజీ" అన్నాడు.దక్షిణ దేశపు స్త్రీఅని అర్థము. ఇది ఇల్లరికము.నేడు సోదరులులేని ఆడ వారికి పితృపిండప్రదాన అర్హత లేకున్నది.

2. దేహపుదిగువ భాగపు ధమనులారా!రక్తస్రావము కట్టించండి.పై భాగపు ధమనులారా!రక్తస్రావము కట్టించండి.చిన్న ధమనులు,పెద్ద ధమనులుసహితము రక్తస్రావమునుఅరికట్టును గాక.

3. హృదయమందలి నూరు నాడులు వేలశాఖానాడులందలి మధ్యమ నాడి వ్యాధి కారణముగ రక్తము స్రంపచేయు చుండెను. ఇప్పుడు మంత్ర ప్రభావమున రక్తస్రావమును నిలిపి స్థిరపడును గాక. తదుపరి రక్తస్రావము చేయునట్టి ిగిలిన నాడుల వలె ఈ నాడులు ఆనందించును గాక.

4. నాడులారా! రజోనాడి, అశ్మరీనాడి, ధనుర్నాడి, బృహతీనాడి చుట్టుముట్టినం. కావున రక్తస్రావము ఆపండి. వ్యాధిగ్రస్తునికి సుఖము కలిగించండి.

రెండవ సూక్తము - 18

ినియోగము:-
సాముద్రిక దుర్లక్షణములు గల స్త్రీ యొక్క దోషనివారణార్థము ముఖము కడిగించుట, స్నానము చేయించవలెను. లేదా ఫలీకరణ తుషావతక్షణ హోమము చేయించవలెను.

1. తిలకపు స్థానమున నిలిచిన అసౌభాగ్య చిహ్నమును ఈ శరీరము నుండి పూర్తిగా తొలగించుచున్నాము. శత్రువు వలె శరీరమున నిలిచిన దుర్లక్షణమును తొలగించుచున్నాము. తదుపరి శుభచిహ్నములు మా సంతానమునకు, అశుభ చిహ్నములు శత్రువులకు కలుగును గాక.

2. సంత పాదముల అలక్ష్మిని తొలగించును గాక. వరుణుడు, ిత్రుడు, ఆర్యమ కాళ్లు, చేతులందలి అలక్ష్మి చిహ్నములను తొలగింతురు గాక. అందరకు సలహాలిచ్చు అనుమతిదేం మా స్తుతులు ిని అభయ ప్రదానము చేయును గాక. అభిలషిత ఫలములను ఇచ్చుచు దేహమునందలి సకల దుర్లక్షణములను తొలగించును గాక.

3. నీ దేహమందు, కేశములందు, నేత్రములందు ఉన్న ఘోర దుర్లక్షణములను ప్రయోగ కుశలురమగు మేము మంత్రములచే తొలగించుచున్నాము. సంతా దేవత నీకు శుభములు కలిగించును గాక.

4. సారం మృగము వంటి పాదములు, ఎద్దు వంటి దంతములు, గోవు వంటి, నడక, బుసకొట్టు మాట స్త్రీకి గల దుర్లక్షణములు. ఆ దుర్లక్షణములను నాశనము చేయుచున్నాము.

వ్యాఖ్య - ఈ సూక్తము ంతంతు ంవాహమునకు సంబంధించినట్లు తోచుచున్నది. ంతంతు లక్షణములు తొలగించి సౌభాగ్యవతిని చేయుట వలె ఉన్నది. ఇది నా అభిప్రాయము మాత్రము. మరింత ఆలోచించవలసి ఉన్నది.

మూడవ సూక్తము - 19

ంనియోగము :-
సాంగ్రాంకాది కర్మలందు. బ్రాహ్మణుడు ఆయుధము ధరించుట - దేవతా ప్రతిమలను ఆడించుట- నవ్వుటల యందు.

1. అస్త్రశస్త్రములు ధరించి యుద్ధమందు మా ఁదకు దాడికి వచ్చువారు మమ్ము చేరుకొనకుందురు గాక. ఎదురుగా వచ్చు భటులు కూడ మమ్ము చేరుకుందురు గాక. ఇంద్రదేవా! శత్రువుల శరపరంపర మాకు దూరముగా పడునట్లు చేయుము.

